సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 25 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 64
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బ.దశమి రా.9.11 వరకు, చిత్త మ.2.54, వర్జ్యం రా.9.06 నుంచి 10.52 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.36 నుంచి 12.24 వరకు

## నదుల అనుసంధానంతో
# దేశం సస్యశ్యామలం


6లో

- నేడు కెన్-బెత్వా నదుల జాతీయ అనుసంధాన పథకానికి ప్రధాని శంకుస్థాపన
- మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా ఎంపిలో పర్యటన
- వాజ్‌పేయి స్మారక తపాలాబిళ్ల, నాణేలను విడుదల చేయనున్న ప్రధానమంత్రి
- ఖజురహోలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- 67 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 25 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 1.62 శాతం నష్టపోయిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు


3లో

- కేంద్రమంత్రులతో కీలక భేటీ
- నేడు వాజపేయి జయంతి కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- జేపీ నడ్డా నివాసంలో ఎన్డీఏ నేతల సమావేశానికీ హాజరు

## వర్క్ ఫ్రం హోమ్‌తో
# ఉపాధి అవకాశాలు

- కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం
- చదువుకున్న మహిళలు గృహిణిలుగా ఇళ్లలో మిగిలిపోకూడదు
- వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు ఉపాధి మార్గాలు
- మహిళలను ఇంటికి పరిమితం చేయడం మారాలి..వారికి అవకాశాలు కల్పించాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని... అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం అన్నారు.


2లో

## సరస్వతీ నిలయాలుగా
# విశ్వవిద్యాలయాలు

- భ్రష్టుపట్టిన వ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా చర్యలు
- ఉపాధి కల్పనే లక్ష్యంగా ఉన్నత విద్యలో సంస్కరణలు!
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, పరిశోధన, ప్రమాణాలకు పెద్దపీట
- ఆరు నెలల్లోనే అనూహ్య మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం


3లో

ఉన్నత విద్యావంతుడైన వ్యక్తి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో ఆచరణాత్మకకంగా చూపుతున్నారు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లో ఉన్నత విద్యారంగంలో సమూల ప్రక్షాళనకు నడుంకట్టారు నారా లోకేష్. రాబోయే అయిదేళ్లలో విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ధర్మవరం ప్రజల
# ఆరోగ్యమే నా లక్ష్యం


2లో

ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యంగా ఉండేందుకు తన వంతు కృషి చేయడమే ఆయన లక్ష్యము అని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పోతుకుంట రోడ్డు లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను వారు ప్రారంభించారు.

## శ్రీవారి భక్తులకు మరింత
# నాణ్యమైన సేవలు

- స్విమ్స్‌కు జాతీయ హోదాకు సిఫార్సు
- టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు
- టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు


7లో


టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ బిఆర్ నాయుడు అధ్యక్షతన, టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావుతో కలిసి మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. 'ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ ఆలయాలు, ఆస్తుల గ్లోబెల్ ఎక్స్పెన్షన్ కోసం అవసరమైన సూచనల కొరకు నిపుణులతో కమిటీ ఏర్పాటుకు ఆమోదం.

## పటిష్టంగా క్రైమ్ అండ్ క్రిమినల్
# ట్రాకింగ్ సిస్టమ్


2లో

రాష్ట్రంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ ను పటిష్టంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ మరియు ఇంటర్ ఆపరెబల్ క్రిమినల్ జస్టిస్ సిష్టమ్()లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి అపెక్సు కమిటీ సమావేశాలు సిఎస్ అధ్యక్షతన జరిగాయి.

## అంతా ఇంతే!




వచ్చేటప్పుడు శాంతాక్లాజ్ లాగా నిధులు తీసుకురండి సార్


## మహారాష్ట్రలో తల్లి పేరు
# తప్పనిసరి..!



6లో

- అన్ని ప్రభుత్వ పత్రాలలో మాతృమూర్తికి ప్రాధాన్యం
- కచ్చితంగా ఉంచాలని మహారాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం
- మే 1 నుండి అమలు కానున్న నిబంధనలు
- అనాథలకు మాత్రం వీటి నుంచి మినహాయింపు

## విశాఖ నుంచి అరకు
# ప్రత్యేక రైలు


2లో

28 నుంచి జనవరి 19వ తేదీ వరకు ప్రతి శని, ఆదివారాల్లో సర్వీసులు

క్రిస్టమస్, కొత్త సంవత్సరం.. వరుస సెలవులు.. ఏదైనా టూర్కి వెళ్లాల ని ప్రతి ఒక్కరూ ప్లాన్ చేస్తుంటారు. తమ బడ్జెట్ కి తగ్గట్టుగా నచ్చిన ప్రాంతాలను చూసి రావాలనుకుంటుంటారు.

## ఇండో, జపాన్ దేశాల మైత్రీ బంధం

- వాణిజ్య, వ్యాపార రంగాలలో పరస్పర సహకారం
- హచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం పర్యటన

జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హచిరో నిట్టా నేతృాఎత్వంలోని 14 మంది సభ్యుల బృా ఎందం ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించింది.


2లో


## మోడీ కుంభకర్ణుడు



- ధరలు పెరుగుతుంటే ప్రభుత్వం నిద్రపోతోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపాటు

వివరాలు-6లో

## పాక్‌కు దగ్గరవుతున్న
# బంగ్లాదేశ్



- 1971 మారణహోమాన్ని బంగ్లా మరిచిందా?
- పాక్ సైనికుల పాశవిక దాడిలో లక్షల్లో హతం
- ఎంతో మంది మహిళలపై అత్యాచారాలు
- పాక్ వికృత క్రీడలో పావులుగా మారుతున్న బంగ్లా పౌరులు

వివరాలు-6లో



# క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్‌ను పటిష్టంగా నిర్వహించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ ను పటిష్టంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ మరియు ఇంటర్ ఆపరెబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్()లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి అపెక్సు కమిటీ సమావేశాలు సిఎస్ అధ్యక్షతన జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి అవసరమైన సాఫ్ట్ వేర్ పరికరాలు, ఇతర భద్రతాపరమైన పరికరాలను కొనుగోలు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అంతేగాక వాటిని ప్రొక్యూర్ చేసే ముందు సాంకేతిక కమిటీ పరిశీలన చేశాక వారి సూచనలకు లోబడి మాత్రమే వాటిని సమకూర్చు కోవాలని స్పష్టం చేశారు. వచ్చే జనవరి 31న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరగనుందని ఆసమావేశంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ ప్రాజెక్టు పటిష్ట అమలు, దానికి కేంద్రం నుండి కావాల్సిన మరింత తోడ్పాటు తదితర అంశాలపై రాష్ట్రం తరుపున ప్రస్తావిద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ డిజిపి ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు చెప్పారు. ఈప్రాజెక్టు అమలులో కేంద్ర హోంశాఖ నియమ నిబంధనలు, మార్గదర్శాకాలను తుఛ తప్పక పాటించాలని సిఎస్ పోలీస్ శాఖకు స్పష్టం చేశారు. అంతకు ముందు సిసిటిఎన్ఎస్ నోడలు అధికారి మరియు విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిసిటిఎన్ఎస్ మరియు ఐసిజెఎస్ ప్రాజెక్టుల అమలు గురించి వివరించారు. సిసిటిఎన్ఎస్,ఐసిజెఎస్ ప్రాజెక్టుల అమలుకు సంబంధించి రాష్ట్రం నుండి 238 కోట్ల రూ.ల అంచనాతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు కార్యాచరణ ప్రణాళికను సమర్పిం చగా 88 కోట్ల రూ.లు మంజూరు అయ్యాయని ఈనిధులతో వివిధ భద్రతాపరమైన మరియు సాంకేతిక,సాఫ్ట్ వేర్ సంబంధిత పరికరాలను సమకూర్చు కోవడం జరుగుతుందన్నారు.

# వర్క్ ఫ్రం హోమ్‌తో ఉపాధి అవకాశాలు

- కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం
- చదువుకున్న మహిళలు గృహిణిలుగా ఇళ్లలో మిగిలిపోకూడదు
- వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు ఉపాధి మార్గాలు
- మహిళలను ఇంటికి పరిమితం చేయడం మారాలి..వారికి అవకాశాలు కల్పించాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని... అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం అన్నారు. చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదు, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని... వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే... ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 లక్షల సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.

## విశాఖ నుంచి అరకు వరకు ప్రత్యేక రైలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రిస్టమస్, కొత్త సంవత్సరం.. వరుస సెలవులు.. ఏదైనా టూర్కి వెళ్లాలని ప్రతి ఒక్కరూ ప్లాన్ చేస్తుంటారు. తమ బడ్జెట్ కి తగ్గట్టుగా నచ్చిన ప్రాంతాలను చూసి రావాల నుకుంటుంటారు. మరి మీరు కూడా ఇలానే అనుకుంటుంటే మీకో గుడ్ న్యూస్, విశాఖపట్నం నుంచి అరకు లోయ అందాలను చూసేవాళ్ల కోసం తూర్పు కోస్తా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. అరకు పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తూర్పు కోస్తా రైల్వే విశాఖ నుంచి ప్రత్యేక రైలు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ చెప్పారు. డిసెంబర్ నెల 28 నుంచి జనవరి 19వ తేదీ వరకు ప్రతి శని, ఆదివారాల్లో ఉదయం 8.30 గంటలకు విశాఖలో బయలు దేరి ఉదయం 11.45 గంటలకు అరకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అదే రోజుల్లో మధ్యాహ్నం 2 గంటలకు బయలు దేరి సాయంత్రం 6 గంటలకు విశాఖ చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. ఒక సెకెండ్ ఏసీ, ఒక థర్డ్ ఏసీ, 10 స్లీపర్ క్లాస్, 4 సాధారణ రెండో తరగతి, 2 సాధారణ కమ్ లగేజీ బోగీలతో ఈ రైలు సింహాచలం, కొత్తవలస, ఎస్.కోట, బొర్రా గుహలు మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. అరకుతో పాటు విశాఖపట్నం అందాలనూ ఆస్వాదించవచ్చు. అరకు లోయ జలపాతాలు, ప్రవాహాలు, కాఫీ తోటలకు ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. దీన్నే 'ఆంధ్రా ఊటీ' అని కూడా అంటుంటారు. విశాఖపట్నానికి మరో పేరు పోర్ట్ సిటీ. 4వ శతాబ్దంలో ఆంధ్ర రాజులు నిర్మించిన విశాఖ దేవుని మందిరం నుంచి ఈ పేరు వుట్టింది. ఇది పురాతన నౌకాశ్రయం. భారత దేశ తూర్పు రు తీరంలో ఉన్న ఏకైక నాచురల్ పోర్ట్, దీనిని తరచూ ది జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్, ది సిటీ ఆఫ్ డెస్టినీ, గోవా ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్ అని పిలుస్తారు. విశాఖపట్నం భారతదేశంలో ఐదవ పరిశుభ్రమైన నగరం, విశాఖపట్నంలో అనేక బీచ్ లు కూడా ఉన్నాయి.

# ధర్మవరం ప్రజలను ఆరోగ్యంగా ఉంచడమే నా లక్ష్యం

- ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం డిసెంబర్ 24:- ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యంగా ఉండేందుకు తన వంతు కృషి చేయడమే ఆయన లక్ష్యము అని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పోతుకుంట రోడ్డు లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను వారు ప్రారంభించారు. అనంతరం డయాలసిస్కు సంబంధించినటువంటి గదులను, పరికరాలను వారు అక్కడి వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తొలుత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని, వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డయాలసిస్ గదులను మంత్రితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు శేఖర్, టిడిపి నాయకులు కమతం కాటమయ్య పరిసే సుధాకర్లతో కూడా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో డయాలసిస్ సెంటర్లను 50 కి పైగా ఉన్నాయని, ప్రజలందరికీ అనారోగ్య సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజల వద్ద గల అనారోగ్య విషయాలను తెలుసుకొని, సంబంధిత వైద్యులకు తెలిపి చక్కటి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న వారందరికీ కూడా పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయతతో పలికి, వైద్య సేవలు అందించాలన్నారు. ఎక్కడ కూడా ఎటువంటి ఫిర్యాదులు అందరాదని వారు సూచించారు. గతంలో డయాలసిస్ రోగులు చాలా దూరం వెళ్లే వారిని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా, ధర్మారంలోనే డయాలసిస్ ఉండే విధంగా చేయడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు వారు తెలియజేశారు. వైద్యులందరూ సేవాభావంతో కూడిన విధులను నిర్వర్తించినప్పుడే ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ స్టేట్ మోడల్ ఆఫీసర్ నిర్మల గ్లోరీ, సత్య సాయి జిల్లా డీఎంహెచ్వో పైరోజు బేగం, డిసిహెచ్ఎస్ తిపేంద్ర నాయక్, అనంతపురం డి సి హెచ్ ఎస్ పాల్ రవి కుమార్, ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి,స్థానిక ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, డాక్టర్ వివేక్, ఏవో ఉదయ్ కుమార్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, స్థానిక బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, జింకా చంద్రశేఖర్, షాకే ఓబులేష్, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు

## పిఎంఎవై పథకం లబ్దిదారుల ఎంపిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకం కింద 2025-26. సంవత్సరంలో ఫేజ్ -1 కింద 50 వేల గృహాలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులను ఎంపిక చేసేందుకు స్థానిక సంస్థలు, గ్రామ, వారు సచివాలయాల ఉద్యోగులతో సర్వే చేపట్టింది. సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి ఉన్న లబ్దిదారులను గుర్తించే పనిలో అధికార యంత్రాంగం ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలు (ఎన్టీఆర్ కాలనీలు) ఇంటి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం యూనిట్ కు ఇచ్చే రూ.1.50 లక్షలతోపాటు పావలా వడ్డీకి బ్యాంకుల వద్ద రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.35 వేలు రుణం కింద ఇప్పించేది. ఆయా కాలనీలకు సంబంధించి మౌలిక వసతులు, మంచినీరు, డ్రెయినేజి, విద్యుత్తు, రవాణా సౌకర్యం వంటివి రాష్ట్ర ప్రభుత్వం కల్పించాల్సి ఉండగా నేటికి అత్యధిక కాలనీలో మౌలిక వసతులు రూపుదాల్చలేదు పిఎంఎవై 2.0లో యూనిట్ కాస్ట్ కింద. కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష కేటాయించనుంది. గడువు తేదీ సమీపిస్తుండటంతో దరఖాస్తులు చేసుకోవాలంటూ లబ్దిదారులకు అవగాహన కల్పించే పనిలో గ్రామ పంచాయతీ సర్పంచెలు, ఎంపిడిఒలు, క్షేత్రస్థాయి ఉద్యోగులు ఉన్నారు. సాధారణ లబ్ధిదారులతోపాటు ఎసిసి ఎసి లబ్దిదారులకు ఇంటి నిర్మాణాలకు రూ.50 వేల నుంచి రూ.75 వేలు అదనంగా ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిసింది. పిఎంఎవై 2.0 దరకాస్తుల గడువు ముగిసిన అనంతరం లబ్దిదారుల్లో అర్హులను ఎంపిక చేస్తారు 2025 మార్చి అనంతరం రాబోయే ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశాలున్నారు పాత లబ్దిదారులు కూడా తమ గృహాలకు యూనిట్ విలువను పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## అలుపెరుగని మట్టి మనిషి మరెడ్డి



దర్శి మేజర్ న్యూస్. రైతులు, రైతు కూలీ ల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆలు పెరగని పోరాటాలు చేసిన మట్టి మనిషి మరెడ్డి అని, విద్యార్థి దశ నుంచి వామ పక్ష బావ జలాలు తో పోరాటాలు చేసిన ఉద్యమ కారుడు మరెడ్డి శ్రీనివాసరెడ్డి అని పలువురు మంత్రులు అన్నారు. తాడేపల్లి లో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ గా మరెడ్డి శ్రీనివాస రెడ్డి పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడు మాట్లాడుతూ వ్యవసాయనికి ప్రధాన ఆధారమైన సాగు నీటి ప్రాజెక్ట్ లు, రిజర్వాయర్ లు, కాలువలు పై ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించేప్రత్యేక శ్రద్ద రైతు శ్రేయస్సు పై కూటమి ప్రభుత్వం ప్రదర్శిస్తున్న చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. రైతులు కోసం అనేక పోరాటాలు శ్రీనివాసరెడ్డి చేసారని అన్నారు. ఎక్స్ సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి కారణం గా భారీ వరదలు కు కృష్ణ పరివాహక ప్రాంత రైతులు ఎంతో నష్టాన్ని చవి చూడాల్సి వచ్చిందని అన్నారు. వై. సీపీ అక్రమాలకు, అన్యాయలకు ఎదురోడ్డి నిలబడ్డ సైనికుడు శ్రీనివాస రెడ్డి అన్నారు. చంద్రబాబు తోనే రైతన్న లకు మేలు అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయని, రైతులు ను జగన్ గాలికి వదలి వేసాదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమెల్యే లు యం. యం కొండయ్య, జి. వి ఆంజనేయులు, జులకంటి బ్రహ్మ రెడ్డి, చదలవడా అరవింద బాబు, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి,రామాంజనేయులు వర్ల కుమార్ రాజ, ఉండవల్లి శ్రీదేవి,పెడనఎమెల్యే వెంకట రావు, మాజీ మంత్రులు వడ్డే శోభనద్రిస్వరావు, మాణిక్యాలరావు, దర్శి మాజీ ఎమెల్యే నారవుశెట్టి పాపారావు, టిడిపి ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి,పలువురు ఎమెల్యే లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు పాల్గొని ప్రసంగించారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం

ఏపీ స్టేట్ బ్యూరో, స్టేట్ ప్రధాన ప్రతినిధి : క్రీస్తు బోధనలు ఆచరణీయమని, పావుల రక్షణ కోసం, శాంతి సందేశం కోసం దైవ దూతగా వచ్చి ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కొండపల్లి శ్రీనివాస్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమకు, అభిమానానికి, సహనానికి, దయా కరుణకు మూర్తీభవించిన రూపమే జీసస్ అని అన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది జరువు కుంటున్న పండు గ క్రిస్మస్ పండుగని, వారి ఆశయాలను వ్యాప్తి చేసు_న్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు.

## భూకబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా

# పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- ఆ అధికారి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తున్న ఫిర్యాదుదారులు
- అటు ప్రభుత్వానికి, ఇటు హైకోర్టుకు చేరిన వ్యవహారం
- మూల్యం చెల్లించుకునేది ఎందరోనని లెక్కలు వేస్తున్న రాజకీయ, మేధావి వర్గాలు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; రాజంపేట డివిజన్ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తూ భూకబ్జాలపై చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాదారులతో కుమ్మక్కై కోట్లు నొక్కేయడం వల్లే ఎందరు ఎన్ని ఫిర్యాదులు చేసినా, పై అధికారులు ఆదేశించినా పట్టించుకోకుండా కబ్జాదారుల కొమ్ముకాస్తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతం అవుతోందని తెలిసినా వెంటనే వెళ్లి స్వాధీనం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రెవెన్యూ కోడ్ - 1999లోని సెక్షన్ 62 చెబుతోంది. అలాగే కబ్జాదారులపై 6 నెలల నుంచి ఐదేళ్ల దాకా శిక్షలు పడే విధంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సెక్షన్ 67 చెబుతోంది. ఆ కబ్జాకు సహకరించిన వారిపైనా అదే రకమైన చర్యలు తీసుకోవాలని సెక్షన్ 68 చెబుతోంది. ఈ రకమైన చర్యలు తీసుకోకపోతే సంబంధిత అధికారికి ఆ శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సెక్షన్ 255 చెబుతోంది. విషయం తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరించే అధికారులకు ఐపీసీ సెక్షన్లు కూడా వర్తిస్తాయి. సెక్షన్ 406 కింద మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధించొచ్చు. సెక్షన్ 409 ప్రకారం పదేళ్లకు తక్కువ కాకుండా జీవిత ఖైదు కూడా విధించొచ్చు. ఇవన్నీ తెలిసినా ఆ అధికారి విధులు నిర్వర్తిస్తూ కూడా కబ్జాదారులకు ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం, ఫిర్యాదుదారులపై తప్పుడు కేసులు కట్టించడం చూస్తే చట్టం పట్ల వారికి ఏమాత్రం గౌరవ భావం ఉందో ఎవరికైనా ఇట్టే అర్థమైపోతోంది.

**అధికారుల కొంప ముంచనున్న ఏపీఐఐసీ, తాళ్లపాక చెరువు**

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు కాల్చేసిన సంఘటన తర్వాత అన్నమయ్య జిల్లాలో దుమారం రేపిన భూకబ్జాల్లో ప్రధానమైనవి ఏపీఐఐసీ పేరిట అత్యంత విలువైన భూములు కొట్టేయడం, తాళ్లపాక చెరువులో కాలేజీ కట్టేయడం, స్మశానం ఆక్రమించి చెరువు తొట్టెలో ఫోర్ లేన్ రోడ్డు వేసేయడం. ఈ అక్రమాలపై పత్రికలు అనేక కథనాలు పక్కా ఆధారాలతో ప్రచురించాయి. తాళ్లపాక, బోయినపల్లె గ్రామస్తులతోపాటు అధికార పార్టీ నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, జర్నలిస్టులు, న్యాయవాదులు కూడా కలెక్టరును, సబ్ కలెక్టరుకు కలిసి ఈ అక్రమాలపై ఫిర్యాదు చేశారు. అయినా చర్యలు తీసుకోలేదు. న్యాయవాదులు, జర్నలిస్టులు, విద్యార్థి నాయకులు కలిసికట్టుగా వెళ్లి సవివరంగా ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఎవరూ ఇంత క్లియర్ గా కంప్లయింట్ చేయలేదు. థ్యాంక్ యు. రూల్స్ ప్రకారం తప్పకుండా చర్యలు తీసుకుంటాను అని చెప్పిన అధికారి నాలుగు రోజుల తర్వాత ఆ ఫిర్యాదు ఇచ్చిన న్యాయవాదులపై కేసు పెట్టించారు. దీనిపై మండిపడ్డ న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు. ఏ రకంగా చూసినా తమపై పెట్టిన కేసు చెల్లుబాటు కాదని, తమ ఫిర్యాదును తొక్కిపెట్టేందుకు సిండికేటుగా ఏర్పడి దుర్మార్గపు ఆలోచనలు చేసిన కబ్జాదారులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే టీడీపీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిస్థితుల్లో తాళ్లపాక




చెరువులో కట్టిన కాలేజీ, వేసిన ఫోర్ లేన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేటును సృష్టించి చేయించుకున్న రిజిస్ట్రేషన్లు, ఆ భూముల్లోని అక్రమ నిర్మాణాలు అన్నింటికీ సంబంధించి ఎంతమంది అధికారులు శిక్ష అనుభవించాల్సి వస్తుందోనని రాజకీయ, మేధావి వర్గాలు లెక్కలు కట్టుకుంటున్నాయి.

**సమాంతర ప్రభుత్వం నడుస్తూనే ఉంది**

మన్నూరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 53లోని భూమి ఏపీఐఐసీ ది కానప్పటికీ ఆ శాఖ అధికారులతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఓ కళాశాల యాజమాన్యం అక్కడ అక్రమంగా కళ్యాణ మండపం నిర్మిస్తోందనీ పలువురు ఆరోపిస్తున్నారు. దానిపైనా, ఆ కాలేజీ యాజమాన్యం చేసిన ఇతర పనులపైనా పెద్ద ఎత్తున దుమారం రేగుతున్నా కళ్యాణ మండపం పనులు నిర్విఘ్నంగా కొనసాగుతూనే ఉన్నాయి. అంటే కబ్జాదారులు, అధికారులు కలిసి బోయినపల్లె ప్రాంతంలో సమాంతర ప్రభుత్వం నడువుతూనే ఉన్నారు. మరి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## ఎన్డీయే, ఇండియా కూటమికి దూరంగా వైసిపీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గత ఐదేళ్లుగా అధికార పార్టీగా ఉన్నప్పుడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి సన్నిహితంగా మెలిగిన వైసీపీ తాజా ఎన్నికల తర్వాత మాత్రం దూరంగా ఉంటోంది. దీనికి కారణం ఎన్డీయేలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేనలే. వీరిద్దరినీ కాదని తమకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ సిద్ధం కారన్న అంచనాలతో వైసీపీ ఈ స్టాండ్ తీసుకుంది. అయితే మధ్యలో రాష్ట్రంలో అధికార టీడీపీ నాయకులు ప్రభుత్వ ఏర్పాటు తర్వాత వైసీపీని టార్గెట్ చేస్తూ దాడులకు దిగినా పట్టించుకోకపోవడంతో ఇండియా కూటమి నాయకులతో కలిసి జగన్ ఢిల్లీలో ధర్నా కూడా చేశారు. జగన్ ఢిల్లీ ధర్నాలో ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలు పాల్గొన్నా కీలకమైన కాంగ్రెస్ పార్టీ మాత్రం దూరంగా ఉండిపోయింది. దీనిపై ఆ తర్వాత జగన్ స్పందించారు కూడా. అయితే ఇప్పుడు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మాత్రం కేంద్రంలో అధికార, విపక్షాలు అయిన ఎన్డీయే, ఇండియా కూటమికి తాము దూరంగా ఉంటామని ప్రకటించారు. ఇండియా కూటమి, ఎన్డీఏకు మేం సమాన దూరమని వెల్లడించారు. జగన్ ఢిల్లీ ధర్నాలో ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలు పాల్గొన్నా కీలకమైన కాంగ్రెస్ పార్టీ మాత్రం దూరంగా ఉండిపోయింది. దీనిపై ఆ తర్వాత జగన్ స్పందించారు కూడా. అయితే ఇప్పుడు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మాత్రం కేంద్రంలో అధికార, విపక్షాలు అయిన ఎన్డీయే, ఇండియా కూటమికి తాము దూరంగా ఉంటామని ప్రకటించారు. ఇండియా కూటమి, ఎన్డీఏకు మేం సమాన దూరమని వెల్లడించారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు సకాలంలో న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అగ్రిగోల్డు బాధితులకు సకాంలో తగిన న్యాయం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో అగ్రిగోల్డు ఆస్తులపై అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అగ్రిగోల్డు బాధితులు పోగొట్టుకున్న ఆస్థులను సకాలంలో వారికి తిరిగి చేర్చే విధంగా వివిధ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎపి సిఐడి,తదితర విభాగాల అధికారులను సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.

## రోడ్లు బాలేదంటే... ఎమ్మెల్యేదే బాధ్యత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గత ఐదేళ్లుగా రోడ్ల పరిస్థితిపై ఇతర రాష్ట్రాల్లో సైతం తీవ్ర చర్చ జరిగింది. దీంతో రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు వాటిపై సీరియస్ గా దృష్టిపెట్టారు. ఇందుకోసం పాట్ హోల్ ఫ్రీ ఏపీ (గుంతల్లేని ఏపీ) పేరుతో ఓ కార్యక్రమం కూడా అమలు చేస్తున్నారు. సంక్రాంతి కల్లా రాష్ట్రంలో గుంతల్లేని రోడ్లు ఉండాలని చంద్రబాబు మంత్రులు, ఎమ్మెల్యేలకు పదే పదే చెప్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా ఎమ్మెల్యేలకు చంద్రబాబు ఓ సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సంక్రాంతి పండుగకు కేవలం మూడు వారాల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో ఇంకా గుంతలున్న రోడ్లను గుర్తించి వెంటనే రిపేర్లు చేయించాలని సొంత పార్టీ టీడీపీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు గట్టిగా చెప్పినట్లు తెలుస్తోంది. మరో అడుగు ముందుకేసి ఈ సంక్రాంతికి రాష్ట్రానికి వచ్చే వారు ఎక్కడైనా రోడ్లు బాగోలేదని సోషల్ మీడియాలో పోస్టు పెడితే ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేను బాధ్యుడిని చేస్తానని చెప్పేసినట్లు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేలు గుంతల్లేని రోడ్ల కోసం పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తామని పదే పదే చెబుతున్న సీఎం చంద్రబాబు.. అందుకు తగ్గట్లుగానే నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. గత ప్రభుత్వంలో రోడ్ల పరిస్థితిపై కూటమి పార్టీలు పలుమార్లు ఆందోళనలు చేశాయి. కాబట్టి ఇప్పుడు అవే రహదారులను రిపేర్లు చేయించడం, ఆ తర్వాత కొత్త రోడ్లు వేయించడం చేయాలని నిర్ణయించారు. ఇందులో అలసత్వం చూపితే చర్యలు తప్పవనే హెచ్చరికలు కూడా చేస్తున్నారు. మరోవైపు ఇతర విషయాల్లోనూ హద్దులు దాటుతున్న ఎమ్మెల్యేలను చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించి మరీ హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇండో, జపాన్ దేశాల మైత్రీ బంధం

- వాణిజ్య, వ్యాపార రంగాలలో పరస్పర సహకారం
- హచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం పర్యటన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించింది. ఈ బృందం మంగళగిరి ఏపిఐఐసిలో ఇరు ప్రాంతాల మధ్య ఒక కొత్త అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసింది. 2015లో ప్రారంభమైన ఈ సహకార సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా ఈ ఒప్పందం రూపొందించబడింది.

**ఒప్పందంలోని ముఖ్యాంశాలు :** వాణిజ్య, వ్యాపార రంగాలలో పరస్పర సహకారం, సాంస్కృతిక సంబంధాల పెంపు, విద్యార్థులు,పరిశోధకుల మధ్య అనుసంధాన కార్యక్రమాలు, డిజిటల్ రంగంలో సాంకేతిక సహకారం,ఔషధ తయారీ రంగంలో సహకారం

**2015 నుండి సాధించిన ప్రగతి:** ఇరు ప్రాంతాల మధ్య పలు పరస్పర పర్యటనలు, సకుర సైన్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సాంస్కృతిక వినిమయ కార్యక్రమాలు, టోయామాలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుపడ్డాయి, ఔషధ తయారీ రంగంలో సంయుక్త చర్చా వేదికలు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జపనీస్ భాషా కేంద్రం ఏర్పాటు కావడం జరిగింది.

ఈ అవగాహనా ఒప్పందం అనంతరం రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 25కి పైగా జపాన్ కంపెనీలు ఒకే ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలోనే ఇది అతిపెద్ద జపనీస్ పారిశ్రామిక కేంద్రాలలో ఒకటని,ముఖ్యంగా ఔషధ తయారీ రంగంలో జపాన్ కంపెనీల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. టోయామా గవర్నర్ నిట్టా మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్ల పాటు తాను ఈ పదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక జపనీస్ జెన్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల మధ్య సహకారం,సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (), ఔషధ తయారీ,రక్షణ రంగాల్లో ఉమ్మడి పని బృందాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో జపనీస్ భాషా పాఠశాలలను ప్రారంభించే అంశంపై చర్చించారు. ఈ ఒప్పందంలోని అంశాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఇరు పక్షాలు ప్రత్యేక కార్యనిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేయనున్నాయి.



# ఏపీలో కొత్త సంవత్సరంతో పాటే మారనున్న డీజీపీ, సీఎస్..

● మరి ఈ లిస్ట్‌లో ఉన్నది ఎవరు..?

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సంవత్సరంతో పాటే.. కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలు కూడా రానున్నారు. ప్రస్తుత సీఎస్ నీరబ్‌కుమార్, డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీకాలం ఈ నెలతో పూర్తవుతుండడంతో.. కొత్త సీఎస్, డీజీపీ కోసం కసరత్తు మొదలుపెట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధాన్యాలను పకడ్బందీగా అమలు చేసే అధికారుల కోసం ఏపీ సీఎం అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ లిస్ట్‌లో ఉన్నది ఎవరు..? వినిపిస్తున్న పేర్లు ఏంటి..? అన్నదీ ఆసక్తికరంగా మారింది. నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న సీఎస్ నీరబ్ కుమార్ ప్లేస్‌కోసం ముగ్గురు సీనియర్ అధికారులు పోటీపడుతున్నారు. ఈ ముగ్గురిలో విజయానంద్, సాయి ప్రసాద్, ఆర్పీ సిసోడియా పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరి పదవీకాలం ఆధారంగా ఎవరిని నియమించాలనే విషయమై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. చంద్రబాబు సీఎం అయ్యాక ద్వారకా తిరుమలరావు డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఆరేడు నెలల్లో ప్రభుత్వం అప్పగించిన కీలక కేసులను సమర్థంగా తిరుమలరావు డీల్ చేశారు. అయితే డీజీపీ పదవీకాలం పొడిగించిన సందర్భం ఇంతవరకూ లేకపోవడంతో.. తిరుమలరావు స్థానంలో కొత్త డీజీపీ నియామకం తప్పకపోవచ్చుంటున్నాయి ప్రభుత్వ వర్గాలు ఇదిలావుంటే, 1990 ఏపీ బ్యాచ్‌కు చెందిన అంజనీ కుమార్, అంజనీ సిన్హాలు కోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. అందువల్ల వారికి అవకాశం లేనట్టే. దీంతో 1992 ఏపీ కేడర్‌కు చెందిన హరీష్ కుమార్ గుప్తాకే మళ్లీ అవకాశం దక్కవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. మరి చంద్రబాబు ఆయనకే అవకాశమిస్తారా? లేక ఎవరైనా కొత్తవారిని తీసుకొస్తారా? అనే ఆసక్తి నెలకుంది.



# మరోసారి ఏపీ రానున్న ప్రధాని

● జనవరి 8న మోదీ ఉత్తరాంధ్రా పర్యటన ● వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన
● అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ● ఇటీవల నవంబర్ 29న జరగాల్సిన విశాఖ పర్యటన వాయిదా ● నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన షురూ

అనకాపల్లిః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన దాదాపు ఖరారైంది. జనవరి ఎనిమిదిన ప్రధాని మోదీ అనకాపల్లి వస్తారని పార్లమెంటు సభ్యులు సీఎం రమేశ్ ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్.. సహా మరి కొన్ని అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. హలో ఆంధ్రా.. అనకాపల్లిలో మరోసారి ప్రధాని ఆవాజ్ వినిపించనుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్చి 8న అనకాపల్లిలో పర్యటించారు ప్రధాని మోదీ. ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధికి కీలక హామీలను ఇచ్చారు కూడా. ఇటీవల నవంబర్ నెల 29వ తేదీన ప్రధాని మోదీ విశాఖలో పర్యటించాల్సి ఉంది. కానీ ప్రతికూల వాతావరణం వల్ల పర్యటన రద్దయింది. అయితే, జనవరి 8న ప్రధాని మోదీ అనకాపల్లి వస్తున్నారని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ప్రకటించారు. డిసెంబర్ 23 న కసింకోటలో 4.53 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రులతో కలిసి ఎంపీ సీఎం రమేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనకాపల్లి జిల్లా పర్యటనపై ప్రకటన చేశారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్ సహా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారన్నారు ఎంపీ సీఎం రమేష్. అనకాపల్లి జిల్లాలో అల్యూమినియం కొత్త ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. పుడిమడకలో ఎన్టీపీసీ, ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసేందుకు ఇటీవల సిద్ధం చేశారు. కీలకమైన ఈ ప్రాజెక్టులు నిర్మాణం ద్వారా అనకాపల్లి యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు.
అలాగే అనకాపల్లి జిల్లాలో మూడు కేంద్రీయ విద్యాలయాలయాలు రాబతున్నాయన్నారు. అల్యూమినియం కొత్త ప్లాంట్ ఏర్పాటుకు భూసేకరణ పై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరుగుతుందని అన్నారు ఎంపీ సీఎం రమేష్. జనవరి 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు.

# వర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చే దిశగా అడుగులు

● భ్రష్టుపట్టిన వ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా చర్యలు
● ఉపాధి కల్పనే లక్ష్యంగా ఉన్నత విద్యలో సంస్కరణలు!
● ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, పరిశోధన, ప్రమాణాలకు పెద్దపీట
● ఆరునెలల్లోనే అనూహ్య మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం



అమరావతి: ఉన్నత విద్యావంతుడైన వ్యక్తి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో ఆచరణాత్మకకంగా చూపుతున్నారు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లో ఉన్నత విద్యారంగంలో సమూల ప్రక్షాళనకు నడుంకట్టారు నారా లోకేష్. రాబోయే అయిదేళ్లలో విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లో పరిశోధన, ప్రమాణాల మెరుగుదలకు పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఏకీకృత చట్టం అమలుకు కసరత్తు ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఏళ్లతరబడి ఖాళీగా ఉన్న సుమారు 3,300 పోస్టుల భర్తీకి రూట్ మ్యాప్ రూపొందించారు. అనుసంధన్ ప్రాజెక్ట్ కింద పరిశోధనల ప్రోత్సాహానికి ఐదు విశ్వవిద్యాలయాలను గుర్తించారు. యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తిచేసి, బయటకు వచ్చే ఏ విద్యార్థి నిరుద్యోగిగా ఉండరాదన్న లక్ష్యంతో సరికొత్త విద్యావ్యవస్థకు నడుంకట్టారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి పరిశ్రమల అవసరాలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు చేసేందుకు వేగవంతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు కృషి...**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటర్‌షిప్ కమిటీలు ఏర్పాటుచేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలుకోసం ఢిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు, ఇంజినీరింగ్ సెమిస్టర్ విద్యార్థుల కోసం స్వయం ం కోర్సులను ఆన్‌బోర్డ్ చేసి అమలు చేస్తున్నారు. ఇందుకోసం 1,800ం నైపుణ్య కోర్సులను అకడమిక్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌లలోకి చేర్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 22% కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజిలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు.

**ఉపాధి కల్పనే లక్ష్యంగా డిజిటలైజేషన్‌పై దృష్టి...**

రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా డిజిటలైజేషన్ ను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రికార్డు సమయంలో ఇప్పటివరకు 98శాతం మంది విద్యార్థులకు అపార్ ఐడిలు ఇచ్చారు. డిజిటల్ కార్యక్రమాలపై వర్క్ షాపులు నిర్వహించారు. 62.2% అకడమిక్ సర్టిఫికెట్లు డిజిలాకర్‌కి అప్‌లోడ్ చేయగా, నూరుశాతం పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టారు. యూనివర్సిటీల్లో పరిశోధనను ప్రోత్సహించడానికి ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేశారు. పథకం కింద ప్రారంభించిన 277.74 కోట్ల పనులైన త్వరగా పూర్తిచేసేలా ఆదేశాలు ఇచ్చారు. పూర్వోదయ పథకం కింద రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేసేందుకు 3,324 కోట్లు ప్రతిపాదనలు సిద్ధమయ్యారు. రూసా కింద కడప, విశాఖపట్నం జిల్లాల్లో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిపివేసిన మోడల్ డిగ్రీ కళాశాలల నిర్మాణ పనులు పూర్తిచేయగా, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.

**విసిల నియామకానికి ముమ్మర కసరత్తు...**

గతంలో రాజకీయాలకు నిలయంగా తయారైన యూనివర్సిటీలను సరస్వతీనిలయాలుగా మార్చేందుకు పలు కీలక సంస్కరణలు చేపట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చి కమిటీలను ఏర్పాటుచేశారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఐఐటి మద్రాసు సహకారంతో స్వయం ప్లస్ విధానాన్ని అమలుచేసేలా ఎంఓయు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలోని వివిధ డిగ్రీకోర్సుల్లో అన్ని సెమిస్టర్లకు ఈ విధానం అమలు చేయనున్నారు. దీనిద్వారా విద్యతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యశిక్షణ కూడా ఇస్తారు. రాష్ట్రంలోని ప్రముఖ పరిశ్రమల సహకారంతో విశ్వవిద్యాలయాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఐదు అత్యుత్తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపడుతున్నారు. రాబోయే 6 నెలల్లో అకడమిక్ రికార్డులను 85% డిజిటలైజేషన్‌ను సాధించడం, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన ఉన్నత విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చేపడుతున్న చర్యలపై విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## జస్టిస్ జి.నరేందర్ తీర్పులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం

● రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే విధంగా న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇచ్చిన పలు తీర్పులు భవిష్యత్తు తరాల న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మార్గదర్శకంగా ఉంటాయని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ జి.నరేందర్ ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులై వెళుతున్న సందర్భంగా మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ సేవలను కొనియాడారు. హైకోర్టు న్యాయమూర్తిగా స్వల్పకాలమే వీరు పనిచేసినప్పటికీ, పెద్ద సంఖ్యలో పలు కేసులను సునాయాసంగా పరిష్కరించి అందరికీ ఆదర్శనంగా నిలిచారన్నారని అభినందించారు. పలు కేసుల్లో వీరు ఇచ్చిన తీర్పులు న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలపై వీరికి ఉన్న అపారమైన జ్ఞానాన్ని, అవగాహనను ప్రతిబించే విధంగా ఉన్నాయని, అవి భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శంగా ఉంటాయనడంలో ఎటు వంటి సందేహం లేదని ప్రశంసించారు. ఏ.పి. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా జస్టిస్ జి.నరేందర్ స్వల్ప కాలమే పనిచేసినప్పటికీ రెండు సార్లు జాతీయ లోక్ అథాలత్ లను నిర్వహించి దీరకాలికంగా పెండింగ్ లో ఉన్న పలు కేసులను పరిష్కరించారని అభినందించారు. ఈ ఏడాది సెప్టెంబరు 14 న నిర్వహించిన జాతీయ లోక్ అథాలత్ లో దాదాపు 78,937 పెండింగ్ కేసులను, 48,106 ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారన్నారు. ఈ నెల 14 న నిర్వహించిన మరో జాతీయ లోక్ అథాలత్ లో రికార్డు స్థాయిలో 1,22,977 కేసులను పరిష్కరించారని అభినందించారు. విజయవాడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో వైద్య శిభిరాన్ని నిర్వహించి 57 మంది బదిరులకు వినికిడి పరికరాలు పంపిణీచేయించారని, అంధులకు వైద్య పరీక్షలు చేయించి ఇద్దరు అంధులకు తిరిగి చూపు వచ్చేలా వీరు ప్రయత్నించడం ఎంతో అభినందనీయమైన విషయమన్నారు. ఈ ఏడాది అక్టోబరు, నవంబరు మాసాల్లో జాతీయ మహిళా కమిషన్ సమన్వయంతో దాదాపు 5,460 మంది మహిళలకు న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారన్నారు. వీరి నేతృత్వంలోని లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల లీగల్ సర్వీసుల ద్వారా దాదాపు 110 దివ్యాంగుల పాఠశాలలు, గృహాల్లోని దివ్యాంగుల జీవన స్థితిగతులు, ఆహార భద్రత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తనిఖీ చేయించారన్నారు. పరిపాలనా మరియు న్యాయ పరంగానే కాకుండా పలు కమిటీల్లో సభ్యులుగా వ్యవహరిస్తూ వీరు న్యాయ వ్యవస్థకు గుణనీయమైన సేవలు అందజేశారని ప్రశంసించారు. ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులై వెళుతున్న జస్టిస్ జి.నరేందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేవలం 14 మాసాలే విధులు నిర్వహించినప్పటికీ తోటి న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ అధికారులు, సిబ్బంది చూపి ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. వీటికి తోడు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తనపై మంచి ప్రేమాభిమానలు చూపడంతో పాటు తన విధులను సంతృప్తి కరంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందజేయడం వల్లే తాను ఈ 14 మాసాలు తన విధులను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, తాను సాధించిన విజయాల్లో సగం క్రెడిట్ వారికే చెందుతుందంటూ కృతజ్ఞతలు తెలిపారు. తాను సాధించిన విజయాల్లో బార్ సభ్యుల సహకారం కూడా మరువలేనిదంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మరియు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు మాట్లాడుతూ జస్టిస్ జి.నరేందర్ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి

● చట్టం వినియోగానికి సాంకేతిక పరిజ్ఞానం జోడించాల్సి ఉంది ● గ్రామ, పట్టణ స్థాయిల్లో విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించాలి ● 24 గంటల్లోపే రైతు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ ● దిగ్విజయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ
● నాదెండ్ల మనోహర్, ఆహారం, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ చట్టంలో ప్రతి ఏడాది అనేక మార్పులు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం ఇతి వృత్తంగా తీసుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసినప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు అ పరిస్థితి లేదని, వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఇది ప్రతి ఒక్క వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను గుర్తించి వాట్సాప్ ద్వారా రైతుల వద్ద నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వారికి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందుగానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ. 5,300 కోట్లు జమ చేసామన్నారు. అదేవిధంగా దీపం-2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నా, వినియోగదారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గతం లో చిన్న చిన్న షాప్స్ లో మనకి ఎక్స్చేంజ్ ఆఫర్ ఉండేది కానీ అలా ఇప్పుడు లేదన్నారు. ప్రతి పౌరుడికి రక్షణ తో పాటు గౌరవం కూడా ఇవ్వాలన్నారు.. మన ప్రధాన హక్కులు మనం ఇపుడు మర్చిపోతున్నామన్నారు.
ఈ చట్టం గురించి మనం లోతు గా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు. మహిళలకు చట్టంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుండి వినియోగదారుల పరిరక్షణకు చట్టం తీసుకురావడం గొప్ప కాదని, చట్టాన్ని క్షేత్రం స్థాయిలో ప్రజల ముందుకు తీసుకువెళ్ళినపుడే దానికి న్యాయం జరుగుతుందన్నారు. చట్టాన్ని గ్రామ, మండల, రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించంచడమే కాకుండా కమిటీలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు సేల్స్ పెంచుకోవడానికి తప్పుడు ప్రచారం చేస్తారని, అలాంటి వాటిని కట్టడడిచేయాలంటే చట్టం పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొవాలన్నారు. జిల్లాల్లో ఫుడ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రి తో చర్చించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పేద బలహీన వర్గాలను ఆదుకునే విధంగా వినియోగదారుల చట్టంలో మార్పులను పొందుపరిచారన్నారు. వినియోగదారుడికి నష్టం జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకువచ్చినాయన్నారు. ఏ చిన్న విషయంలో అయినా వినియోగదారుడు నష్టపోతే ఫిర్యాదు చేయవచ్చునన్నారు. రెండు సంవత్సరాల వరకూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. చట్టంపై అవగాహన లేకపోవడం వలన అనేకమంది వినియోగదారులు మోసపోతున్నారన్నారు. విద్యార్థులు మన దేశ భావి భారత పౌరులని వీరు చట్టంపై అవగాహనా పెంచుకోవాలన్నారు. టాక్స్ అనేది ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరుగా ఉంటుందని దీనిపై నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. వినియోగదారుల హక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ జి. వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినియోగదారుల హక్కుల కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహనా కోసం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేకమైన పోటీలు నిర్వహించామన్నారు. వినియోగదారుల హక్కులను విరివిగా తీసుకువెళ్ళడానికి టెక్నాలజీని ఆయుధంగా వాడుకోవాలని, ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఇందులో ఉండాలన్నారు. జిల్లా వినియోగదారుల ఫోరమ్ చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటుగా బాధ్యతలు కూడా తీసుకోవాలన్నారు. రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలో రూ. 7 కోట్ల పరిహారాన్ని అందించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల హక్కు చట్టంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజషన్ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా అవార్డు మెమెంటో అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనన్, బిఐఎస్ జేడి రమాకాంత్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రసాద్, పాపారావు, లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లిలో నారాయణ

● హడ్కో, జిందాల్ ప్రతినిధులతో చర్చలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: న్యూ ఢిల్లీలో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మంగళ వారం పర్యటించారు. హడ్కో సీఈవో సంజయ్ కుల్ శ్రేష్ఠ, జిందాల్ సా చైర్మన్ పీఆర్ జిందాల్ తో భేటీ అయ్యారు. అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియ పై హడ్కో చైర్మన్ తో చర్చించారు. ఇప్పటికే రాజధాని కోసం 11 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు హడ్కో అంగీకారం తెలిపింది. ఏపీ వేస్ట్ టు ఎనర్జి ప్లాంట్ ల ఏర్పాటుపై పృథ్వీరాజ్ జిందాల్ తో చర్చించారు.
ఇప్పటికే గుంటూరు, విశాఖలో రెండు ప్లాంట్ లను జిందాల్ ఏర్పాటు చేసింది. మరిన్ని ప్లాంట్ లు ఏర్పాటుపై జిందాల్ తో మంత్రి చర్చించారు.

BRANCH SHIFTING
మా విలువైన కష్టమర్ల కోసం, మా MACHILIPATNAM బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 25.03.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
D.No.10/392, Ground floor,
Sivalayam Road, Beside Vani Bakery,
Machilipatnam, Krishna District,
Andhrapradesh State, Pin - 521 001.
Phone No - 08672 221347.
Email id - mgmac1347@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

## రేషన్ బియ్యం మాయం కేసులో పిటిషన్ ఉపసంహరించుకున్న పేర్ని నాని

● పోలీసు నోటీసును సవాల్ చేసిన నాని, ఆయన కుమారుడు ● మళ్లీ కోర్టును ఆశ్రయించేందుకు అనుమతి ఇచ్చిన న్యాయమూర్తి

అమరావతి : గోదాము నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు పేర్ని కిట్టు వేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. విచారణకు హాజరు కావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్ని నాని, ఆయన కుమారుడు దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం పరిశీలించింది. ఈ నెల 22న విచారణకు హాజరు కావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తు చేశారు. గడువు ముగిసినందున పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోదామును పౌరసరఫరాల శాఖకు లీజుకు ఇచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో జయసుధ బెయిల్ పిటిషన్ మరోసారి వాయిదా పడింది. ప్రాసిక్యూషన్ తరపున ఇవాళ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై జడ్జి అసంతృప్తి వ్యక్తం చేశారు. పేర్నినాని భార్య జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి.

# ఏపీ ఫైబర్ నెట్‌లో అక్రమాలపై ఉక్కుపాదం

● వందల సంఖ్యలో అక్రమ నియామకాలు
● అనధికారికంగా కొనసాగుతున్న 410 మంది ఉద్యోగుల తొలగింపు
● గత ప్రభుత్వంలో నేతల సిఫార్సులతో 5 ఏళ్లలో అడ్డగోలు నియామకాలు
● జీవీ రెడ్డి, చైర్మన్, ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో అవసరం లేకున్నా ఎక్కువ మంది ఉద్యోగులను గత ప్రభుత్వం నియమించిందని అలాంటి వారు 410 మందిని విధుల నుంచి తొలగిస్తున్నామని, ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ జీవీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 5 ఏళ్లలో అవసరానికి మించి ఎక్కువ మంది ఉద్యోగులను ఏవిధమైన నియామక ఉత్తర్వులు, లేకుండా కనీసం విచారణ లేకుండానే వాట్సప్ మెసేజ్ పెడితే వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. తీసుకున్నవారు సంస్థ కోసం పనిచేస్తే పర్వాలేదు కాని వారు శాసనసభ్యుల ఇంట్లో వంట పనులు, పార్లమెంట్ సభ్యుల ఇంట్లో డ్రైవర్ల గా పనిచేస్తూ ఫైబర్ నెట్ నుంచి జీతాలు తీసుకుంటున్నారన్నారు. పని ఏమో వారికి సిఫార్సుల లేఖలు ఇచ్చిన వారి ఇళ్లల్లో... జీతం ఏమో ఫైబర్ నెట్ కార్యాలయంలో తీసుకుంటున్నారన్నారు. వారికి కనీసం అపాయింట్ మెంట్ లెటర్స్ కూడా లేకుండా డైరెక్ట్ గా పేరోల్స్ లోకి తీసుకున్నారన్నారు. అందుకే అలా గుర్తించిన 410 మందిని తొలగిస్తున్నా మన్నారు. ఇంకనూ ఉద్యోగుల్లో అనర్హులు ఉంటె వారిని కూడా తొలగిస్తామన్నారు. సంస్థకు 70-75 శాతం మంది అవసరం లేకున్నా ఉద్యోగులను తీసుకున్నారన్నారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించాక ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల పట్ల నాకు ఏవిధమై వ్యతిరేకత లేదన్నారు. ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలయకుండా ఉంద ని, అలాంటి వారిని ఉపేక్షించకూడదన్నారు. మేము కక్షతో దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఏపీఎస్ఎఫ్ఎల్ కు రూ. 1200 కోట్లు అప్పులు చేయడం సహా బకాయిలు రూ. 900 పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఈ ఉద్యోగులను తీయకపోతే మేము రోడ్డున పడతామన్నారు. తొలగించిన ఉద్యోగులు ఎక్కువ మాట్లాడినా, ఇబ్బందులకు గురిచేసినా ఇంతవరకూ తీసుకువెళ్లిన శాలరీలు రికవరీ పెట్టాల్సి వస్తుంది, కేసులు పెట్టాల్సి వస్తుందన్నారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేని తనంగా వ్యవహరించారన్నారు. ఇలా ఉద్యోగుల నియామకానికి అనుమతులు ఇచ్చిన వారికి లీగల్ నోటీసులు పంపిస్తామని, అవసరమైతే రికవరీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టమొచ్చినట్లు రిక్రూట్ చేశారు... దాన్ని సరి చేయాల్సిన బాధ్యత మా పై ఉందన్నారు.. లేకపోతే మేము తప్పు చేసినవారమవుతామన్నారు. లాభాల్లో ఉన్న సంస్థ నష్టాల్లోకి వెళ్లింది.. రూ. 2,160 కోట్ల అప్పులకు వెళ్లతారా అని ప్రశ్నాంచారు?.. ప్రభుత్వ రంగ సంస్థను ఒక పద్ధతి ప్రకారంగా నడపాలి అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ. 4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగిందన్నారు. ఈ 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను పూర్తిగా నిర్వీర్యం చేసేశారన్నారు.. పెరగాల్సిన కనెక్షన్లు 10 లక్షల నుంచి సగానికి 5 లక్షలకు తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. సంస్థలో జరిగిన అక్రమాలపై ఉక్కు పాదం మోపి, పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసును ఒక పద్దతి అనేది లేకుండా గత ప్రభుత్వం సంస్థను నడిపిందని చైర్మన్ జి.వి.రెడ్డి అన్నారు.

Repco Home Finance
Repco హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
విజయ నగరం బ్రాంచ్ : సత్యసాయి కార్తికేయ హైట్స్, డో.నెం.8,12, 64 లేన్, ఎస్‌పి బంగ్లా దగ్గర, హిమగిరి థియేటర్ ప్రక్కన, విజయనగరం - 535 002
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్థి కొరకు)
అయితే దిగువ సంతకం చేసిన వ్యక్తి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13 (12) కింద అందించబడిన అధికారాలను ఉపయోగించి సెక్యూరిటీ ఇంటరెస్ (అమలు)లోని రూల్ 9తో పిచ్చిగా ఉన్న రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూల్స్, 2002 20.09.2024 తేదీన రుణగ్రహీతను పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేసింది. రుణగ్రహీత: శ్రీ బద్దుకొండ రాజేష్, S/o లేట్ B. ప్రభాకర్ రావు, 2-79 బద్దుకొండ వీధి, మోపాడ డెంకాడ మండలం, విజయనగరం 531162, ఆంధ్రప్రదేశ్. ఇంకా వద్ద: M/s రాజేష్ ట్రేడర్స్, మోపాడ (గ్రా॥), డెంకాడ (మం॥), విజయనగరం 535003. సహ-రుణగ్రహీతలు: 1. శ్రీ బద్దుకొండ సత్యం నాయుడు, S/o దివంగత B. ప్రభాకర్ రావు, 2. శ్రీమతి బద్దుకొండ సత్యవతి, W/o బి. ప్రభాకర్ రావు, ఇద్దర్దు, 2-79 బద్దుకొండ వీధి, మోపాడ డెంకాడ మండల్, విజయనగరం - 531162, ఆంధ్రప్రదేశ్ హామీదారు : శ్రీ గేదెల మోహన్ కుమార్, S/o. G వెంకట రమణ, పడాల వీధి, గాజులరేగ, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ 535001. ఇంకా ఇక్కడ: కస్టమర్ ఎడ్వైజర్, జయభేరి ఆటోమోటివ్స్, మద్దిలపాలెం, విశాఖపట్నం 530022 నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి రుణ ఖాతా నంబర్ 2321860000145 & 2321860000223 19.09.2024 నుండి తదుపరి వడ్డీతో వరుసగా రూ. 42,39,765/- & రూ. 9,36,450/- మరియు పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఇతర ఖర్చులు.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసినవారు ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని అతనిపై పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం 2024, డిసెంబరు 2వ తేదీన ఈ నిబంధనలలోని 9వ నిబంధనతో చదవబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత సాధారణంగా ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయనగరం బ్రాంచ్, లోన్ అకౌంట్ నెం.లు. 2321860000145 & 2321860000223 మొత్తాలలో రూ.43,70,554/- & 9,68,326/- 18.12.2024 నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.
సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము, దాని ప్రకారం, సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.
ఆస్తి యొక్క వివరణ
అర్‌సిసి స్లాబ్డ్ బిల్డింగ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు 443.38 చదరపు గజాల విస్తీర్ణంలో, డి.నెం.2-17, అసెస్‌మెంట్ నం.164, గ్రామకంఠంలోని ఎస్.నెం.53, మోపాడ గ్రామంలో, డెంకాడ మండలం, విజయనగరం జిల్లా గ్రౌండ్ ఫ్లోర్ 2200 అడుగులు మరియు 1వ అంతస్తు 2200 స్క్వేర్ అడుగుల షెడ్యూల్ యొక్క సరిహద్దులు: తూర్పు: CC రోడ్డు, దక్షిణం: తుమ్మగంటి రాములమ్మ మరియు ఇతరుల ఇంటి వెలుపల లేన్ యొక్క 3 అడుగుల వెడల్పు, పశ్చిమం: తిప్పనగిరి పద్మనాభం యొక్క RCC స్లాబ్డ్ భవనం, ఉత్తరం: వానపల్లి సూరప్పాడు యొక్క RCC స్లాబ్డ్ భవనం మరియు ఇతరులు.
తేది : 20.12.2024
అధీకృత అధికారి రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

సూర్య
విజయవాడ
బుధవారం
25 డిసెంబర్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ఈ మధ్య కాలంలో మీడియా లో వచ్చిన ఒక వార్త తీవ్ర ఆందోళనకు కలిగించేలా వుంది. అదేమిటంటే కింగ్ 567 అనే ఆన్ లైన్ గేమ్ ను డౌన్ లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతా లోకి బదిలీ చేసిన 95 లక్షల రూపాయలను పోగొట్టుకున్న తీరును చూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు,వక్ర మార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఈ బాధాకరమైన సంఘటనకు కేవలం ఆ విద్యార్థిని ఒక్కడినే బాద్యున్ని చేయలేం. ఎందుకంటే ఈ సంఘటనలో తమ పిల్లల అలవాటును పసి గట్టలేక అత్యంత నిద్రాణావస్టలో కూరుకుపోయి, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లిదండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి వుంది. ముఖ్యంగా ‘ చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా’ ముందుగానే మేల్కొని ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహారశైలిపై,వారి అలవాట్లపై ఎల్లవేళలా ఒక కన్నేసి ఉంచాలి. ఎందుకంటే ఈ మధ్యకాలంలో ఊహకు కూడా అందనంత రీతిలో టెక్నాలజీ తుఫాన్ వేగంతో కొత్త పుంతలు త్రొక్కుతున్న నేపథ్యంలో ఒక వైపు అలాంటి టెక్నాలజీ మన దేశాభివృద్ధికి ఎంత గానో ఉపయోగపడుతున్నప్పటికీ, మరో వైపు విద్యార్థుల ఉజ్వల భవితకు, ఎదుగుదలకు ఒక శనిలా,శాపంలా ఆన్ లైన్ గేమ్ ల రూపంలో ఈ టెక్నాలజీ మాయ పరిణమించడం అత్యంత దురదృష్టకరమైన విషయం. కాబట్టి ఇప్పటికైనా మించిపోయింది లేదు ‘ అలస్యం అమృతం విషం ‘ లాగా పరిస్థితి తలఎత్తకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల,ముఖ్యంగా వారి స్నేహితుల విషయంలో అత్యంత జాగురతతో వ్యవహారించాలి. తమ పిల్లలు మంకు పట్టు పడుతున్నారనో,వారికి బోర్ కొడుతుందనో వారి చేతికి పొరపాటున స్మార్ట్ ఫోన్ అందించి చేతులు దులుపుకున్నారు అంటే మాత్రం మున్ముందు భారీ మూల్యం చెల్లించక తప్పదు అనే విషయాన్నీ ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో వివేకంతో,పరిణతితో ఒక్కసారి ఆలోచించాలి. ఎలాగంటే ఈ పాటికే స్మార్ట్ ఫోన్‌ల వల్ల విద్యార్థులు ఎంతగా తమ చదువు సంధ్యలను, జ్ఞానాన్ని కోల్పోతున్నారో,ఎలాగ ఏ రీతిలో వారి అమూల్యమైన జీవితాలను భ్రష్టు పట్టించుకుంటున్నారో అందుకు సంబంధించి ఇటీవల మీడియాలలో వచ్చిన పలు వార్తలు మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తూనే వున్నాయి అనేది ఎవరు కాదనలేని జగమెరిగిన సత్యం.

## ఆన్ లైన్ గేమ్స్‌తో బహుపరాక్!

ఏదిఏమైన ఇదివరకటి కంటే కూడా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై,వారి తీరు తెన్నులపై ఒక గట్టి నిఘాను పెట్టాల్సిన తరుణం అసన్నమైంది. అంతేకాదు తరచుగా తమ పిల్లలకు చదువు నేర్పుతున్న టీచర్ లను సైతం కలిసి తమ పిల్లల వ్యవహారశైలి పై, కదలికలపై వారిని వాకబు చేస్తూ ఉండాలి. తమ పిల్లలను నిరంతరం కనిపెట్టుకొని ఉండటం కోసం విద్యార్థుల తల్లిదండ్రులు తమకు ఎన్ని పనులు,బాధ్యతలు ఉన్నప్పటికీ వాటిని కాస్త ప్రక్కకు పెట్టి పిల్లల ఎదుగుదల కోసం,వారి ఉజ్వల భవిష్యత్ కోసం రోజులో కనీసం కొంత సమయాన్ని వారికి కేటాయించక తప్పని పరిస్థితి ఈ అత్యంత వేగవంతమైన టెక్నాలజీ పుణ్యమా అని దాపురించింది అనే మాట సత్యదూరం కాదు. ఏమైనా ఆన్ లైన్ గేమ్ లా బారినపడి విద్యార్థులు తమ విలువైన జీవితాలు కోల్పోకుండా,వారు మంచి సరస్వతి పుత్రుల లాగా మున్ముందు విద్య రంగంలో రాణించి మన దేశానికి ఎనలేని పేరు,ప్రతిష్టలు సంపాదించి వారి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలబడాలంటే మాత్రం ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా శ్రమించక తప్పదు. అంతేకాదు తమ పిల్లల పట్ల అత్యంత క్రమ శిక్షణ, బాధ్యతతో మసలుకోవాల్సిన కాలం అసన్నమైంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.’ నేటి పిల్లలే రేపటి బాధ్యత గల పౌరులుగా ‘ నిలిచి ఈ యావత్తు దేశప్రజలు మెచ్చేలా నిలువాలంటే మాత్రం ఈ ఆన్ లైన్ గేమ్ ల వాసన కూడా తమ పిల్లల దరిచేరకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త వ్యవహారించాలి. అప్పుడే విద్యార్థులు ఈ ఆన్ లైన్ గేమ్‌ల బారిన పడకుండా తమ అమూల్యమైన జీవితాలను బహు చక్కగా చక్కదిద్దుకుంటారు!

## చట్టమా? నీకు శతకోటి ‘దండా’లు..

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ లో ప్రదర్శించిన పుష్ప–2 సినిమా బెనిఫిట్ షో చిత్ర ప్రదర్శనకు నటుడు అల్లు అర్జున్ తో సహా సినిమా తారాగణం వస్తున్నారని తెలిసి అభిమానులు భారీ ఎత్తున తరలి వచ్చారు. తన కారులో అభిమానులకు అభివాదం చేస్తూ థియేటర్ ను చేరుకున్న అల్లు అర్జున్ ను చూసేందుకు అభిమానులు ఒక్కసారిగా రావడంతో జరిగిన తొక్కిసలాటలో రేవతి(35) అనే మహిళా చనిపోగా.. ఆవిడ కుమారుడు శ్రీ తేజ్(9) పరిస్థితి విషమంగా ఉంది. అయితే ఈ ఘటనకు బాధ్యుణ్ణి చేస్తూ A11గా ఉన్న అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయగా, ఆయన అరెస్ట్.. రిమాండ్.. చంచల్ గూడ జైలు.. ఆ పై బెయిల్... అన్నీ సినిమా రేంజ్ ని తలపించిన విషయం తెలిసిందే. బెయిల్ మంజూరై మరునాడు ఉదయం చంచల్ గూడా జైలు నుండి అల్లు అర్జున్ విడుదలయ్యాక ఈ సంఘటనపై రోజుకో వార్తా హల్చల్ చేస్తుంది. తమకు సమాచారం ఇవ్వలేదని తెలిపిన పోలీసులకు కౌంటర్ గా సంధ్య థియేటర్ యాజమాన్యం ముందస్తు భద్రతా కోసం పోలీస్ స్టేషన్ ను సంప్రదించిన లెటర్ విడుదల చేయగా, తదితర పరిస్థితుల నేపథ్యంలో అల్లు అర్జున్ ను చిత్ర ప్రదర్శనకు రావద్దని కోరిన మరో లెటర్ ను పోలీసులు విడుదల చేశారు. తాజాగా థియేటర్ ను ఎందుకు సీజ్ చేయకూడదో తెలపాలని థియేటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.

అయితే ఇక్కడ తప్పొప్పుల సంగతి అటుంచితే అందరినీ ఆలోచింప చేస్తుందేంటంటే... ఒక సెలబ్రిటీ కోసం అన్ని తామై ఎంతో హడావుడిగా పని చేసిన వ్యవస్థలు. శని, ఆదివారాలు కోర్టుకు సెలవని శుక్రవారానికే అన్ని పనులు పూర్తి చేయగా బెయిల్ మంజూరైంది. కానీ సామాన్యుల విషయానికి వస్తేనే పరిస్థితి పూర్తి తేడాగా ఉంది. బెయిల్ కు అర్హత ఉండి కూడా కోర్టులు వాయిదాలు వేయడం వల్ల వేలాది మంది రిమాండ్ ఖైదీలుగా జైళ్లలో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. వారి రోదనలు లా & ఆర్డర్ నిర్వహించే వారికి వినబడడం లేదా? ‘మన వ్యవస్థ మారేదెన్నడు?’ ఇది ప్రతి సామాన్యుడి మదిలో మెదిలే ప్రశ్న. ధనం, పరపతి, హెూదా, కులం, మతం, ప్రాంతం, ఉన్నత స్థానం, అధికారం.. ఇవన్నీ చట్టానికి దగ్గర చుట్టాలు. ఇవేవీ లేని వాళ్ళు మట్టిలో కొట్టుకుపోవలసిందే అనే భావనలోకి సామాన్యుడు వచ్చేసాడు. ఆ భావనను బట్టే మన వ్యవస్థల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని కోర్టుల్లో 4.5 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయి. అయినా సరే, అల్లు అర్జున్ విషయంలో కోర్టులు వేగవంతంగా యమ స్పీడుగా పని చేశాయి. ఒక కోర్టు 15 రోజుల రిమాండ్ వేస్తే, ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ ఇచ్చేసింది. కోర్టే కాదు, పోలీసు వ్యవస్థ కూడా వేగవంతంగా జెట్ స్పీడులో పని చేసింది. అల్లు అర్జున్ కోసం వందలాది పోలీసులు, వందలాది ప్రభుత్వ సిబ్బంది, రాష్ట్రంలోనే రెండు పెద్ద కోర్టులు ఆ రోజు మొత్తం పని చేశాయి. అల్లు అర్జున్ కి ఇచ్చిన ఈ సమయంలో సగం సమయం ఇచ్చినా దేశంలోని కోర్టుల్లో అన్ని కోట్ల కేసులు పెండింగులో ఉండేవి కావు అన్నది ప్రతి సామాన్యుడి ఆవేదన! ఇప్పటికైనా దేశంలో మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి... ప్రభుత్వం, పోలీసులు, న్యాయ వ్యవస్థలు సమన్వయంతో పని చేస్తూ వేగంగా జడ్జిమెంట్ వచ్చేలా పని చేయాలని ఆశిద్దాం. **దిడ్డి శ్రీకాంత్, 8686865759**

# తెలుగు రాష్ట్రాలను ‘అల్లు’కున్న ప్రకంపనలు



■ పుష్ప వ్యవహారం లో రాజకీయ దుమారం ■ తెలంగాణలో ఆ ప్రభావం ఎంతో కొంత చూపిస్తోంది ■ అయితే ఏపీలో ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోంది ■ అధికారపక్షం ఓ రకంగా స్పందిస్తే, ప్రతిపక్షాలు బాసటగా నిలుస్తున్నాయి ■ డిప్యూటీ సీఎం పరిస్థితి మరోరకంగా ఉంది

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

రాష్ట్రంలో తరచూ భూ ప్రకంపనలు భయం రేపుతున్నాయి. పుష్ప అరెస్టు వ్యవహారం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. వైసీపీ ఇప్పటి వరకు అండగా ఉంది. తాజాగా టీడీపీ కూటమిలోని బీజేపీ కూడా అభయం ఇచ్చింది.

రాయలసీమలో విస్తరించి ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్ ప్రధాన ఇతివృత్తంగా పుష్ప, పుష్పా–2 సినిమాలు చిత్రీకరించారు. క్రేజ్ ఉన్న హీరో కావడంతో పుష్పా–2 సినిమా అభిమానుల వల్ల కలెక్షన్లతో బాక్సాఫీస్ బద్దలు చేసింది. దీనికి ప్రభుత్వాల సహకారం కూడా లభించడం వల్లే సాధ్యమైందని చెప్పడంలో సందేహం లేదు. చిత్ర పరిశ్రమకు పాలకులు స్నేహహస్తం లభించడం వల్లే ఇది సాధ్యమైంది. ఇదే మొదటిసారి కాదు. చివరిది కూడా కాకపోవచ్చు.

దురదృష్టం వెంటాటడం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా పుష్పా–2 ప్రీరిలీజ్ సినిమా ప్రదర్శన వల్ల హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద అభిమానులు పోటెత్తారు. అదే రోజు అల్లు అర్జున్ కూడా అదే థియోటర్‌లో సినిమా చూడడానికి రావడం వల్లే అభిమానులు నుంచి మరింత అత్యుత్సాహం ప్రదర్శించారు. అప్పటి వరకు అంతా ప్రశాంతంగానే ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియర్ చిత్ర ప్రదర్శనకు అనుమతి ఇవ్వడమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టికెట్ ధర పెంపుదలకు ఏకంగా జీఓలు కూడా ఇవ్వడం తెలిసిందే. టికెట్ ధర పెంచడానికి అనుమతి ఇవ్వకున్నా, అభిమానులు ఎంత మొత్తం చెల్లించి అయినా సరే. టికెట్ కొనడానికి వెనుకాడరు. అది కేవలం అల్లు అర్జున్ సినిమానే కాదు. ఏ కథానాయకుడి చిత్రమైనా వారి అభిమానులు ఎగబడడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ విషయం పక్కకు ఉంచుదాం.

పుష్పా–2 సినిమా రిలీజ్ సమయం దగ్గర పడింది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచవ్యాపితంగా రిలీజ్ చేసిన ఈ సినిమాకు అభిమానులు వేలంవెర్రిగా ఎగబడ్డారు. అదే హైదరాబాద్ లో కూడా చోటు చేసుకుంది. అంతా సవ్యంగా జరిగి ఉంటే, ఇక సమస్య ఏమీ ఉండేది కాదు.

పుష్పా–2 కథానాయకుడు అల్లు అర్జున్ సినిమా థియేటర్ వద్దకు వచ్చే వరకు వెంట ఉన్న అదృష్టదేవత పక్కకు తప్పుకున్నట్లు ఉంది. పోటెత్తిన అభిమానం మధ్య జరిగిన తొక్కిసలాటలో ఈ సినిమా చూడడానికి హైదరాబాద్ నగరం దిల్ సుఖ్ నగర్ ప్రాం తానికి చెందిన రేవతి తన కొడుకుతో సహా వచ్చింది. అల్లు అర్జున్ సినిమా థియేటర్ లోకి వెళ్లిన తరువాత చోటుచేసుకున్న పరిణామాల మధ్య జరిగిన తోపులాటలో అభిమానం హద్దులు మీరి, రేవతి చనిపోవడం, ఆమె కొడుకు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ, మృత్యువుతో పోరాటం సాగిస్తున్నాడు. ఈ సంఘటన తరువాత అల్లు ఫ్యామిలీపై రాజకీయ నీడలు వ్యాపించాయి. అప్పటికే సొంతం చేసుకున్న వైసీపీ అల్లు అర్జున్‌కు అండగా నిలిచింది. దీనికి కారణం కూడా లేక పోలేదు. 2024 ఎన్నికల్లో నంద్యాల నుంచి వైసీపీ అభ్యర్థిగా శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి (శిల్పా రవి) పోటీ చేశారు. ఆయన కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్వయంగా నంద్యాలలో ప్రత్యక్షం అయ్యా రు. ఈ హఠాత్ పరిణామం రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపింది. టీడీపీ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న స్వయానా బాబాయ్ (మామ) కొణిదెల పవన్ కల్యాణ్ ను ఇరకాటంలో పడేసిన విషయం తెలిసిందే. పుష్పా–2 సినిమా ప్రీరిలీజ్ నేపథ్యంలో “మా కోసం నువ్వు వచ్చావ్. నీ కోసం మేము ఉన్నాం” అని వైసీపీ శ్రేణులు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాను స్వాగతించాయి. సంధ్య థియో టర్ అవాంఛిత ఘటన నేపథ్యంలో ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది. తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలు కన్నెర్ర చేస్తే, ప్రతిపక్షాలు బన్నీకి బాసటగా నిలిచాయి.


సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన తరువాత రాజకీయంగా ఎన్నో పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒత్తిళ్లు, విమర్శల తరువాత ప్రీరిలీజ్ సందర్భంగా బందోబస్తు నిర్వహించిన పోలీసులే కేసు నమోదు చేయడం, అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసి, చంచల్ గూడ జైలుకు తరలించినా, అదే రోజు సాయంత్రం మంజూరైన మధ్యంతర బెయిల్ పత్రాలు రావడం ఆలస్యం కావడం వల్ల మరుసటి రోజు ఉదయం అల్లు అర్జున్ బయటికి వస్తూ,, జైలు వద్ద చేరిన అభిమానులకు అభివాదం చేస్తూ, సాగారు. అయితే,బెయిల్ వచ్చిన తరువాత అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. “వివాదం కోర్టులో ఉన్న కారణంగా బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించం చట్టం అంగీకరించదు” అని కూడా వ్యాఖ్యానించారు. జరిగిన సంఘటనకు పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేశారు. ఈ మాటలు పోయిన రేవతి ప్రాణం తిరిగి రాదు. చావుబతుకుల మధ్య ఉన్న ఆమె కొడుకు శ్రీతేజ్ కోలుకోలేదు. ఈ ఎపిసోడ్ అంతా, “బాధిత కుటుంబానికి పరామర్శ, పరిహారం చుట్టూ పరిభ్రమిస్తే.. అధికార పార్టీలపై దుమ్మెత్తి పోయడానికి ప్రతిపక్షాలకు ఆయుధం”లా దొరికింది.

సంధ్య థియోటర్ సంఘటనే కాదు. మొదటి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మేనల్లుడు అయిన అల్లు అర్జున్ ను వైసీపీ సొంతం చేసుకుంది. న్యాయవాది అయిన తమ పార్టీ రాజ్యసభ సభ్యుడిని స్వయం గా రంగంలోకి దించి, న్యాయ సహాయం కూడా అందించింది. దీని ద్వారా అల్లు అర్జున్ కు రాజకీయంగా మద్దతు దొరికింది. “జరిగిన సంఘటనకు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం సరైంది కాదు” అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రెండు రోజుల కిందట ప్రకటన ఇవ్వడం ద్వారా అల్లు అర్జున్ కు అండగా నిలిచారు. “జరిగిన సంఘటనకు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం సరైంది కాదు” అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రెండు రోజుల కిందట ప్రకటన ఇవ్వడం ద్వారా అల్లు అర్జున్‌కు అండగా నిలిచారు. ఈ ఘటనలో ఏ–1 , ఏ–2 ను కాదని 11వ నిందితుడిని అరెస్టు చేయడం ఏమిటనే ప్రశ్న కూడా లేవనెత్తడం గమనార్హం. స్వయాన తెలుగు సినిమా లెజెండ్ ఎన్టీ. రామారావు కూతురిగా సినిమా వ్యవహారాలను చిన్నప్పటి నుంచి ఆస్వాదించిన వ్యక్తిగా కూడా ఎంపీ పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు సినిమారంగానికి అండగా నిలిచినట్టే కనిపిస్తోంది. బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలిగా ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా ఆసక్తి రేకెత్తించాయనడంలో సందేహం లేదు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్ నిప్పులు చెరిగారు. ఓ వ్యక్తి కోసం అసెంబ్లీలో ఇంత చర్చ జరగడం. రాజకీయాల్లో ప్రధాన అంశంగా మారింది. నిందలు పడిన వ్యక్తిగా అల్లు అర్జున్, ఆయన తండ్రి అల్లు అరవింద్ కూడా తన వివరణ ఇవ్వడానికి చేసిన ప్రయత్నం మరింత ఆజ్యం పోసింది. దీనిపై పోలీస్ అధికారుల స్పందన రాజకీయ నేతలను మించి పోయింది. ఈ అంశం కూడా చర్చనీయాంశం గా మారింది. దీనిపై ఏపీలోని ఓ సీనియర్ పోలీస్ అధికారి మాట్లాడుతూ, “పోలీసుల పై రాజకీయ విమర్శలు ఉంటాయి. సర్వీస్ రూల్స్ ఒకటే కాదు. తమ శాఖలో క్రమశిక్షణ అనే లక్ష్మణ రేఖ దాట కూడదు” అని గుర్తు చేశారు. “రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం ఉండబోదు.” అంటూ,నే పోలీసులు బహిరంగ ప్రకటనలు జారీ చేయడం సమంజసం కాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతా జరిగాక నాలుక కరుచుకున్నట్టు హైదరాబాద్ సీపీ సహా, ఏసీపీ కూడా క్షమాపణలు చెప్పుకునే పరిస్థితి కల్పించు కున్నారు. ఈ వ్యవహారంలో వైసీపీ పుష్పాకు అండగా నిలవడం కూడా టీడీపీ కూటమికి మింగుడు పడని పరిస్థితి. ఈ పరిణామాలు రాజకీయంగాఇంకా ఎలాంటి ప్రకంపనలు సృష్టిందనేది వేచిచూడాలి.

# సుపరిపాలనను పరిచయం చేసిన వాజ్‌పాయి

■ నేడు “సుపరిపాలన దినోత్సవం” ■ గ్రామీణ ప్రజల సమస్యలను పరిష్కరించే మార్గాల అన్వేషణ ■ పరిపాలనా యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం ■ వనరులను వినియోగించుకోవడం, అధికార దుర్వినియోగాలను అరికట్టడం ■ చట్టాలకు లోబడి పాలన, అన్ని వర్గాల స్థానిక ప్రజల భాగస్వామ్యం

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



భారత మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు, కవి, రచయిత, జర్నలిస్టు, వక్త అటల్ బిహారీ వాజ్పాయి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏట 25 డిసెంబర్ రోజున భారత ప్రభుత్వం “సుపరిపాలన దినోత్సవం లేదా గుడ్ గవర్నెన్స్ డే” నిర్వహిస్తున్న విషయం మనకు తెలుసు. ఈ ఏడాది 25 డిసెంబర్ 2024 రోజున వాజ్పాయి 100వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ డిసెంబర్ 19 నుంచి 24 వరకు భారత ప్రభుత్వం “గ్రామాల వైపు సుపరిపాలన లేదా ప్రశాసన్ గామ్ కీ ఓర్” అనే నినాదాన్ని తీసుకొని పరిపాలనా యంత్రాంగాలను గ్రామీణ స్థాయికి తీసుకురావడం, గ్రామీణ ప్రజల సమస్యలను పరిష్కరించే మార్గాలు వెతకడం కొనసాగుతున్నది.

**సుపరిపాలన ప్రధాన లక్షణాలు:** 2014 నుంచి నిర్వహిస్తున్న సుపరిపాలన దినోత్సవంలో భాగంగా పరిపాలనా యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల అభిప్రాయాలకు సత్వర స్పందన, సమ్మిళిత – సమానత్వ అభివృద్ధి, మెజారిటీ ప్రజల అభిప్రాయాలకు పట్టం కట్టడం, చట్టాలకు లోబడి పాలన, అన్ని వర్గాల స్థానిక ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన సఫల పరిపాలన, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడం, అధికార దుర్వినియోగాలను అరికట్టడం, నిధులను నిష్పక్షపాతంగా కేటాయించి సద్వినియోగపరచడం లాంటి అంశాలను జోడించి స్వపరిపాలనకు మెరుగులు దిద్దడం కొనసాగుతుంది. సుపరిపాలన అందించడానికి భారత కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా, ఆర్టీఐ చట్ట అమలు, మైగవ్ ప్లాట్ఫాం, స్వచ్ఛ భారత్ అభియాన్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్, ప్రగతి 2.0 లాంటి పలు విప్లవాత్మక కార్యక్రమాలను రచించి అమలు చేస్తున్నది.

**అటల్ సుసంపన్న జీవితం:** 25 డిసెంబర్ 1924న గ్వాలియర్లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అటల్ బిహారీ వాజ్పాయి పిజీ వరకు విద్యను పూర్తి చేశారు. 1942లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించి క్విట్ ఇండియా ఉద్యమంలో పిడికిలా బిగించి పాల్గొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 9 సార్లు లోకసభకు ఎన్నిక కావడంతో పాటు రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. తన జీవితకాలంలో మూడు పర్యాయాలు (1996, 1998–99, 1999ం2004) ప్రధాన మంత్రిగా, ప్రతిపక్ష నాయకు డిగా, విదేశాంగ శాఖ మంత్రిగా, పలు పార్లమెంటరీ కమిటీలకు చైర్మ న్గా అవిశ్రాంత అద్వితీయ సేవలు అందించారు. వాజ్పాయి పరిపాలనా దక్షతకు నిదర్శనాలుగా పోక్రాన్ అణు పరీక్ష నిర్వహణ, కార్గిల్ యుద్ధ విజయం, బంగారు చతుర్భుజ పథకం, పిఎం గ్రామీణ సడక్ యోజన, ఆర్థిక సంస్కరణల కొనసాగింపు లాంటివి కొన్ని మచ్చుకు ఉదాహరణలుగా పేర్కొనబడుతున్నాయి. అటల్ బిహారీ వాజ్పాయి అమూల్య సేవలకు మెచ్చిన కేంద్ర ప్రభుత్వం 2015లో భారత అత్యున్నత పౌర పురస్కారం “భారత రత్న” అందించడం జరిగిం ది. దీనికి తోడుగా పద్మ విభుషన్, ఉత్తమ పార్లమెంటేరియన్, మెరొక్కో ఆర్డర్ ఆఫ్ క్వాసమ్ అలోక్విట్ లాంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. 16 ఆగష్టు 2018న తుది శ్వాస విడిచిన అటల్ బిహారీ వాజ్పాయి పెళ్లి చేసుకోకుండా ఆజన్మ బ్రహ్మాచారిగా జీవితాన్ని భరతమాత సేవకు అర్పించారు. వాజ్పాయి రాజకీయ జీవితం నేటి రాజకీయ నాయకులకు దారి దీపం కావాలని, పౌర సమాజానికి వారి సాధారణ సరళ నిస్వార్థ జీవితం ఆదర్శం కావాలని, ప్రభుత్వ యంత్రాంగం వారు చూపిన సుపరిపాలన అందించాలని కోరుకుందాం, నేడు 100వ జన్మదిన వేడుకల్లో సుపరిపాలనకు పునరంకితం కావాలని ఆశిద్దాం.


# అగ్రతారల విపరీత ధోరణి అడ్డుకట్ట వేయాలి

ఈ మధ్య సినిమా రంగంలో అగ్ర తారల విపరీత ధోరణి అసహ్యం పుట్టిస్తోంది. ఇలాంటి పెడధోరణి పౌర సమాజం అసహ్యించుకునే వరకు తారలు రెచ్చిపోతూనే ఉంటారు. డిమాండ్ లేని ప్రతి ఒక్కరూ బౌన్సర్లను పెట్టుకొని ఒకరిపై మరొకరు ముష్టి యుద్దాలు చేసుకుంటూ మరికొందరు సామాన్య ప్రజలను తొక్కుకుంటూ ప్రాణాలు తీస్తూ దగ్గరకు వచ్చినవిలేఖరులను గూబగుయ్యిమనిపిస్తు న్నారు. ఒకరేమో గేట్లుబద్దలు కొడుతుంటే మరియొకరు గూబగు య్యిమనిపిస్తున్నారు. అసభ్య పదజాలంతో లకరాలు మకారాలు మాట్లాడుతూ విలేఖరులను పోలీసులను వెంటపడి పరిగెత్తుతు న్నారు. ప్రతిరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో లైంగిక వేధింపులు, పరువు హత్యలు, అత్యాచారాలు మితిమీరి పోయాయి. మరోవైపు నైతికత నైపుణ్యతకు పెద్దపీట వేసి సిలబస్‌లో విద్యార్థులలో పరివర్తన మార్పు కోసం చాగంటి కోటేశ్వరరావులాంటిఘనాపాటీలు క్యాబినెట్ హెూదా కలిగిన ప్రభుత్వ సలహాదారులుగా ఉన్నారు. దేశ హెూంమంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరుస్తాడు. లడ్డు కల్తీ పై స్పందించిన సనాతన వాదులు మహిళలపై చిన్నారులపై జరుగుతున్న లైంగిక హింసలు అరికట్టలేక పోతున్నారు. హిందువుల గురించి మాట్లాడే మతవాదులు ఇక్కడ దళిత బహుజనుల ఆరాధ్య దైవం అయిన అంబేద్కర్ ని అగౌరవ పరుస్తుంటే అందలమెక్కిన బహుజన నాయకులు మౌనం దాల్చారు. మరో వైపు ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తున్న ఒక గజదొంగ కథ ప్రేరణగా తీసిన సినిమాకు 1300 టికెట్టు పెట్టి ప్రేక్షకుల నుంచి డబ్బు వసూలు చేసుకోవడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తున్నారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారిని పరామర్శిద్దాం అన్న ఇంకిత జ్ఞానం లేదు. పోలీసులు తన బెడ్‌రూంలోకి చొరబడ్డారని చెబుతున్న హీరో అరెస్టు సమయంలో సినిమా ప్రమోషన్ కోసం ఎంత ప్రాకులాడాడో పౌరసమాజనికి కనబడుతుంది. అరెస్టు చేసిన సమయంలో ఆయన ఒక కాపీ మగ్‌తో ట్రాక్ సూట్ ధరించి కాపీ తాగుతూ వచ్చిన వారికి అభివాదం చేస్తూ భార్యను కౌగలించుకుని ముద్దు పెడుతూ ఆమె కూడా తీవ్ర భావోద్వేగానికి గురై చెమర్చిన కళ్ళతో భర్తను ఘనకార్యానికి సాగనంపుతూ, ఒక వైపు తండ్రి మరోవైపు పేరొందిన లాయర్ నడుమ అగ్రతారను స్టేషన్ కు తరలించే సన్నివేశం తెలుగు ప్రజలకు చూపించకపోతే మేమెక్కడ వెనుకబడతామేమో అని నిమిష నిమిషానికి కొత్తగా చెత్త వార్తలు చూపించిన ఘనత మన తెలుగు మీడియాకు దక్కుతుంది. కథానాయకుడు ఇంటి దగ్గర పరామర్శ కి తక్కువ లేదు, ప్రభుత్వం ముఖ్యమంత్రిపై విమర్శలు చెప్పనక్కర్లేదు. పనిలో పనిగా బీజేపీ నాయకులు పురందేశ్వరి, బండి సంజయ్ లాంటి వారు ముఖ్యమంత్రిని విమర్శించడం చూస్తుంటే ఇంతకంటే చవకబారు ఆలోచన ఇంకొకటి ఉండదు. పోలీసు ఉల్లంఘనలు అతిక్రమించి తన మామ, భార్య పిల్లలు, కుటుంబ సభ్యులు, ముప్పై మంది బౌన్సర్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బంది, సహాయకులు వచ్చి వేల మందితో ర్యాలీ గా వచ్చి తొక్కిసలాటలో అభం శుభం తెలియని అభిమాని చనిపోతే ఆమె కుమారుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే నా సినిమా ప్రమోషన్ నాకు ముఖ్యం అని విచిత్రమైన మేనరిజం హావభావాలతో ఎమోషన్స్ తో సినిమా వీక్షించిన తారను ఏమనాలి? ఇక సినిమాలో ఫీలింగ్స్ వస్తున్నా యని చెప్పి.. మొగుడు వద్దంటున్నా మేడపైకి లాక్కుని వెళ్లిపోయి వంటగదిలోనే పనికానిచ్చే మోటు పెళ్లంగా శ్రీవల్లిని చాలా వైల్డ్ వైఫ్గా చూపించిన ఘనత దర్శకుడిది. ఇంట్లో కూతురు, కొడుకు చెల్లె, అక్కతో కలసి ఎవడూ ఈ పాటను చూడడానికి సాహసించరు. పాట మొత్తం హీరోయిన్ వస్త్రధారణ బ్లూ ఫిలిం కు తక్కువ ఏ సర్టిఫికెట్ సినిమాకు ఎక్కువగా ఉంది. అసలే బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, జూదం, మోసం అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్న తరుణంలో ఏమాత్రం సెన్సార్ కాకుండా విశృంకలకత్వాన్ని, హింస ఎక్కడ తగ్గకుండా “తగ్గేదెలా” అంటూ తాగుడు, ధూమపానం, గంజాయి జుగుప్సాకరమైన సన్నివేశాలను ప్రేరేపించే సినిమాలను సెన్సార్ బోర్డు కళ్ళు మూసుకొని సర్టిఫై చేస్తున్నారు, మరోవైపు హిందూ మనోభావాలు లవ్ జిహాద్ అంటూ గగ్గోలు పెట్టే మతతత్వవాదులకు అస్లీలత కనిపించకపోవడం సిగ్గుచేటు. పత్రికలు కూడా సినిమా రివ్యూలలో అస్లీలతను రాయకుండా దర్శకుడిని పొగుడుతూ, సెకండాఫ్లోని జాతర ఎపిసోడ్లో ఇదిరా పెళ్లం అంటే అనేట్టు చూపించాడని రోత పుట్టిస్తున్నాయి. ఒకవైపు స్త్రీ దేవతఅనే సంస్కృతికి పరిరక్షకులం అని చెప్పుకుంటూ , మరో వైపు స్త్రీని అవమానిం చడం విరుద్ధ విలువలను ప్రతిబింబిస్తుంది. ఏడాది వయసున్న చిన్నారి నుంచి ముసలి అవ్వ కూడా అత్యాచారం నుంచి తప్పించుకోలేని పరిస్థితి. సినిమాలల్లో సీరియళ్లలో పెడధోరణలు ఎక్కువైపోయాయి. బూతు కంటెంట్ ఉన్న సినిమాలు కాసుల వర్షం కురిపించడం ఎలా ఉన్నా సమాజంపై ప్రభావం చూపుతున్నాయి. మన భాష మన వ్యవహారం చూస్తే కేవ లం అనుకరణ తప్ప సంస్కారానికి విలువలకు ఎప్పుడో మడత పెట్టాము. చట్టసభలు వ్యవస్థల్ని దిశా నిర్దేశం చేస్తాయి, ప్రజా ప్రతి నిధులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కర్ణాటక అసెంబ్లీలో బీజేపీ సభ్యులు నీలి చిత్రాలు తిలకించడం, గౌరవ ఎంపీ వివస్త్రుడై సంభాషిస్తున్న విషయాన్ని పదే పదే చూపించడం. కుర్చీలు మడత పెట్టమని ఒక పెద్దాయన మాట్లాడడం, నాల్గవ పెళ్లానిగా రా అని పిలవడం చూస్తుంటే విలువలు నశించిపోతు న్నాయి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను కనీసం ఖండిం చని నాయకులను ఏమనాలి ? చట్ట సభల్లోకి వెళ్తున్న వారి ఆలో చనలు మారాలి. ఒక మహిళ చెప్పే అభిప్రాయాన్ని ఖండించేందుకు ఆమె లైంగికత, లైంగిక సంబంధాలను చర్చలోకి తెస్తున్నారు. స్త్రీల పక్షా న మాట్లాడే మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్నారు. మీకు కుటుంబాలు లేవు, సంసార స్త్రీలు కారు. కుటుంబాలు కూల్చుతారు. విలువలు లేవు అని అంటూ దూషిస్తున్నారు. ట్రోలర్స్ దృష్టిలో విలువ లంటే దూషించడం, అవమానించడమా? టెక్ ఫాగ్ అనే యాప్ ద్వారా అధికారంలో ఉన్న పార్టీ కొంతమంది ప్రము ఖులు, మహిళా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తోందని ఇటీవల వైర్ పత్రిక ప్రచురించిన కథనంలో పేర్కొంది. ముఖ్యంగా పాలక పక్షానికి అనుకూలంగా లేని మహిళా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుంటోందని, దీని ద్వారా వారిని అవమానపరిచి, వేధించడమే లక్ష్యమని వైర్ కథనం చెబుతోంది. ఈ దాడులను చాలా వరకు ధ్రువీకరణ కాని అకౌంట్ల ద్వారా చేస్తున్నట్లు తేల్చింది.

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు**
**9989988912**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# నేడు క్రీస్తు జనియించె లోకాన

## యేసు ఎందుకు మానవుడిగా ఉండవలసి వచ్చింది?
## యేసు అలా ఎందుకు వచ్చాడు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

**“క్రిస్మస్” క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ. యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనది. యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా నిత్యం ప్రార్థనలు చేస్తున్నారు భక్త జనులు.చర్చిల్లో పాస్టర్లు క్రీస్తు జననంపై ప్రత్యేక క్రిస్మస్ సందేశాన్ని అందిస్తారు.. క్రీస్తు జన్మదినం సర్వమానవాళికి శుభదినమని ప్రబోధాలతో క్రైస్తవ సోదరులు భక్తిపారవస్యంలో ఉత్తేజులు కానున్నారు. ఈ సందర్భంగా కే క్లు కట్ చేసి, ఒకరికొకరు శుభా కాంక్షలు చెప్పుకోవటం ఆనవాయితీగా వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలలో పలు చర్చిల్లో క్రిస్మస్ గీతాలాపనలతో హోరెత్తనుండగా..., ఏసు జననంపై ప్రద ర్శించిన నాటికలు ఆకట్టుకుంటాయి. ఈ పండుగ సందర్భంగా చర్చిలతో పాటు, పలు వ్యాపార సంస్థలలో, హొటళ్లలో క్రీస్తు జనన సన్నివేశాలను కళ్లకు కట్టనట్టు పశు వుల పాకలు , మేరీమాత, బాలయేసు, దైవజ్ఞానుల బొమ్మలతో చేసిన అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.**

ప్రపంచమంతా చూసేలా తన మహిమను, మహిమను ప్రకటించే దేవదూతలతో అతను విజయోత్సవాన్ని ఎందుకు ప్రదర్శించలేదు? బదులుగా, అతను ఒక చిన్న, అప్రధానమైన ఊరిలో(మీకా 5:2), ఒక వ్యక్తితో ఎన్నడూ సంభందంలేని యువతికి శిశువుగా జన్మించాడు. ఆయన సర్వశక్తిమంతుడైన దేవుడు, సమస్తమునకు సృష్టికర్త. అయిన ప్పటికీఅతను చిన్న శిశువుగా మారాడు. సహజంగానే, అతని పుట్టుక యొక్క ఉద్దేశ్యం చాలా మంది దృష్టిని ఆకర్షించడము కాదు. దేవుడు కేవలం కొంతమంది ఎంపిక చేసిన వ్యక్తుల దృష్టిని కోరుకున్నాడు. భగవంతుని గురించిన ఒక విషయం ఏమిటంటే, అతను మీ దృష్టిని ఆకర్షించాలనుకున్నప్పుడు, అతను దానిని తప్పిపోలేని విధంగా చేస్తాడు. చాలా మంది ఎవాంజెలికల్ క్రైస్తవులు యేసు దేవుడని అర్థం చేసుకుంటారు, కానీ చాలా కొద్దిమంది మాత్రమే క్రీస్తు మానవత్వం పట్ల ప్రశంసలు కలిగి ఉన్నారు. బైబిల్ యేసు నిజమైన దేవుడు మరియు నిజమైన మనిషి అని బోధిస్తుంది, ఒక వ్యక్తిలో ఐక్యమై ఉన్నాడు. బదులుగా, క్రీస్తు యొక్క మానవ స్వభావం, నిజమైన శరీరం మరియు సహేతుకమైన ఆత్మ, అయినప్పటికీ పాపం లేకుండా ఉంది. బైబిలు ఫిలిప్పీయులు 2:6లో యేసు “ఆయన దేవుని స్వరూ పము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు.” అని బోధిస్తోంది. కానీ 7వ వచనం చెబుతుంది, యేసు కూడా “గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును %ళి%స్వభావాన్ని%రి%” ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. క్రీస్తు నిజమైన దేవుడు మరియు నిజమైన మనిషి.

రెండవ లండన్ బాప్టిస్ట్ కన్ఫెషన్ 8.2 ఇలా చెబుతోంది, “దేవుని కుమారుడు, హోలీ ట్రినిటీలో రెండవ వ్యక్తి, మరియు శాశ్వతమైన దేవుడు, తండ్రి మహిమ యొక్క ప్రకాశం, మరియు ప్రపంచాన్ని సృష్టించిన ఆయనతో సమానం. అతను సృష్టించిన, చేసిన, పూర్తి సమయం పూర్తి అయినప్పుడు, మనిషి యొక్క స్వభావాన్ని, దానిలోని అన్ని ముఖ్యమైన లక్షణాలు మరియు సాధారణ బలహీనతలతో అతనిపైకి తీసుకుంటాడు, **ఇంకా పాపం లేకుండా.”**

అయితే క్రీస్తు మానవ స్వభావాన్ని స్వీకరించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? నేను ఆరు కారణాలను సూచించాలనుకుంటున్నాను.

1. ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి:. ప్రతి విషయంలోనూ శోదించబడటానికి మరియు అతని పరిశీలనను విజయవంతంగా నెరవేర్చడానికి, శోధనను నిరోధించడానికి మరియు ఆదాము విఫలమైన అన్ని అంశాలలో తండ్రికి విధేయత చూపడానికి క్రీస్తు మానవుడిగా ఉండాలి. మనకొరకు నిత్యజీవము పొందాలంటే దేవుని న్యాయం యొక్క సానుకూల అవసరాలను నెరవేర్చడానికి యేసు మానవుడిగా ఉండాలి. రోమ 5:19 ఇలా చెబుతోంది, “ ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు.”

2. ప్రత్యామ్నాయంగా చనిపోవడం. యేసు జననంలో దేవుని ఉద్దేశం యేసు ప్రణాళికాబద్ధమైన మరణాన్ని కలిగి ఉందనడంలో సందేహం లేదు. యేసు చనిపోవడానికి వచ్చాడు. యేసు శిశువుగా జన్మించాడు, తద్వారా అతను లోకమందలి మనుష్యులందరి పాపాలకు పరిపూర్ణ త్యాగం చేయడానికి వచ్చాడు.

“పాపము వలన వచ్చే జీతం మరణం” అని బైబిల్ చెబుతోంది (రోమా 6:23). కాబట్టి, మీరు మరియు నేను మా పాపాలను క్షమించగల ఏకైక మార్గం, మన స్థానంలో యేసు చనిపోతే. కానీ దేవుడు చనిపోలేడు. ఆయన అమరుడు (1 తిమో 1:17)! అందుకే యేసు మానవ స్వభావాన్ని స్వీకరించవలసి వచ్చింది. మనం చనిపోకుండా ఉండాలంటే మన స్థానంలో చనిపోవడానికి అతను మానవుడిగా ఉండాలి. గ్రంథం ఇలా చెబుతోంది, “ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతు డైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు, ఆత్మవిషయ ములో బ్రదికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను.” (1 పేతురు 3:18 %డ 19).

3. దేవుని ఎదుట మనకు ప్రాతినిధ్యం వహించడానికి. క్రీస్తు మన మధ్యవర్తిగా ఉండాలంటే మానవ స్వభావాన్ని కలిగి ఉండాలి. స్వర్గ న్యాయ స్థానాలలో మనకు నిజంగా ప్రాతినిధ్యం వహించ గల మానవుడు కావాలి. 1 తిమోతి 2:5, నిజంగా మానవుడైన యేసు మాత్రమే ఈ పదవిని నెరవేర్చగలడని వివరిస్తుంది. “దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడేబీ ఆయన క్రీస్తుయేసను నరుడు..”

4. తాదాత్మ్యం చూపించడానికి. చాలా మంది క్రైస్తవులు యేసు దేవుడు కాబట్టి ఆయనకు బలహీనతలు లేవని అనుకుంటారు. యేసుకు పాప స్వభావం లేదన్నది నిజం. యేసు శిశువుగా వచ్చాడు, తద్వారా మనం అను భవించిన ప్రతిదాన్ని ఆయన అనుభవిస్తున్నాడని మనకు తెలుసు. మనం ప్రతి బాధను అతను కూడా



అనుభవించాడు క్రీస్తుకు మానవ స్వభావానికి సంబంధించిన అన్ని బలహీనతలు మరియు పోరాటాలు ఉన్నాయి. ఆయన మానవ భావోద్వేగాల పోరాటాలను, మానవ అలసట మరియు మేధో పరిమితులను అనుభవించాడు. ఆయన పాపం చేయనప్పటికీ, అతను టెంప్టేషన్ శక్తిని అనుభవించాడు. హెబ్రీ. 4:13 ఇలా చెబుతోంది, “ మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికిలెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది..

15” మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవ లెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. 16 గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము. మనం ఎంత బాధపడతామో ఆయన కూడా అంతే బాధను అనుభవిస్తాడని, మనము తెలుసుకోవాలని దేవుని ఉద్దేశము. అతను శిశువుగా వచ్చాడు, కాబట్టి మనం అనుభవించిన ప్రతి బాధను అతను అనుభవిస్తున్నాడని మనం తెలుసుకోవాలి.


అలాగే, మన విధిని (గమ్యము) కనుగొనడంలో సహాయం చేయడానికి దేవుడు కష్టాలను ఉపయోగిస్తాడని మనం గుర్తుంచుకోవాలి. బైబిల్ ద్వారా, ప్రజలు తమ జీవితాల్లో నష్టం లేదా విషాదకరమైన సంఘటన ద్వారా వారి విధికి (గమ్యము) చేరుకుంటారు. మన కొరకు ఎలా ప్రార్థించాలో మరియు ఆయన వాక్యము మరియు ఆత్మ ద్వారా మనలను ఎలా ప్రోత్సహించాలో ఆయనకు తెలుసు.

5. విధేయతకు మన ఉదాహరణ. కొన్నిసార్లు క్రైస్తవులు యేసు దేవుడు కాబట్టి, విధేయత చూపవలసిన అవసరము లేదనుకుంటారు. “ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.!” (హెబ్రీ 5:8).

అతను దేవుని వాక్యాన్ని విశ్వసించాలి మరియు పరిశుద్ధాత్మపై ఆధారపడాలి. కొన్ని సమయాల్లో, క్రీస్తుకు విధేయత కష్టంగా ఉంది, కానీ అతను విశ్వాసం ద్వారా విధేయత చూపాడు. విధేయత మానవులకు అసాధ్యం కాదని ఇది మనకు చూపిస్తుంది. పరిపూర్ణ విధేయత ఎలా ఉంటుందో చెప్పడానికి అతను నిజమైన ఉదాహరణ. అంటే దేవునికి విధేయత చూపకుండా మనల్ని అడ్డుకునే ఏకైక విషయం మన స్వంత పాపపు మొండితనం. మనం ప్రభువుకు లోబడాలని కోరుకుంటే, మనం చేయగలం.


6. దేవుని చేరుకోవడానికి. చివరగా, మనము దేవుణ్ణి సమీపించగల ఏకైక మార్గం ప్రభువైన యేసు. 1 తిమోతి 6:16 దేవుడు “సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడుబీ ఆయనకు ఘనతయు శాశ్వతమైన ప్రభావమును కలిగియుండును గాక. ఆమేన్.” అని చెబుతోంది. కానీ మనం యేసును సమీపించవచ్చు. మన పాపాలకు వెల ఆయనే చెల్లిస్తాడు. ఆయనే మనకు మధ్యవర్తిత్వం చేస్తాడు. ఆయనే అన్ని ధర్మాలను నెరవేరుస్తాడు. అందుకే మనం ఆయనను చేరుకోవచ్చు. మరియు పిల్లలు కూడా క్రీస్తు పట్ల ఆకర్షితులై స్వేచ్ఛగా ఆయన వద్దకు వచ్చారని కొత్త నిబంధన మనకు చూపిస్తుంది. ఆయన కఠినమైన అధికార వ్యక్తి కాదు. మన పాపాల క్షమాపణ కోసం మనము యేసు దగ్గరకు రావచ్చు, మరియు ఆయన మనకు తన నీతిని మరియు శాశ్వత జీవితాన్ని ఇస్తాడు.

**బి. యస్. బెన్ హర్**
**సీనియర్ పాస్టర్, న్యూ హోప్ క్రిస్టియన్ ఫెలోషిప్**



## ప్రార్థనా మందిరాలన్నీ కళకళ

క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. ప్రార్థనా మందిరాలన్నీ కళకళలాడుతూ కనిపిస్తున్నాయి. క్రైస్తవ సోదరులు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటున్నారు. ఏసుక్రీస్తు జన్మించిన పర్వది నాన్ని పురస్కరించుకుని చర్చిలు సర్వాంగ సుంద రంగా ముస్తాబయ్యాయి. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పలు మందిరాల్లో క్రీస్తు జనానాన్ని వివరించేలా బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకుం టున్నాయి. క్రిస్మస్ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో కాంతులీనుతోంది.



# నా బౌలింగ్ సీక్రెట్ అదే : జస్ప్రీత్ బుమ్రా



ప్రత్యర్థి ఖాతాలోకి చేరుతుందనుకొన్న మ్యాచ్ను కూడా భారత పక్షానికి తీసుకురాగల సత్తా ఉన్న బౌలర్ బుమ్రా . అతడు ఒక్క ఓవర్లో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలడు. తాను బౌలింగ్లో అంత పర్ఫెక్షన్ ఎలా సాధించాడో స్వయంగా బీసీసీఐ టీవీకి వెల్లడించాడు. మనం కొన్నాళ్లు అలసిపోయి ఉంటాము.. కానీ, మ్యాచ్ రోజూ అలసిపోతాము. అందుకే మిగిలిన రోజుల్లో కూడా నెట్స్లో అదనపు కృషి చేసేందుకు ప్రయత్నించాలి. మీరు టెస్ట్ క్రికెట్ ఆడితే అసలు ఎప్పుడూ కొత్తగా అనిపించదు. ఇక నా విషయానికొస్తే.. ఏది అనుకూలించింది..? ఎప్పుడు వికెట్లు ఎక్కువ తీసుకొన్నా, ఎలా వాటిని సాధించా, నేను ఎలా ఫీలయ్యా? నా శరీరం ఎలా స్పందించింది? వంటి విషయాలను కచ్చితంగా గుర్తుపెట్టకొంటాను. మళ్లీ అలాంటి మైండ్సెట్నే అనుకరించేందుకు ప్రయత్నిస్తాను.

ప్రతి ఆట అనుకున్నట్లే సజావుగా సాగదు. కానీ, మీరు మాత్రం బ్యాలెన్స్గా ఉండాలి. మీరు ప్రాక్టీస్ చేసిన దానిని తరచూ కచ్చితంగా అమలు చేయలేరు. నిత్యం వైవిధ్యమైన బంతులను ప్రాక్టీస్ చేస్తే.. మీ శరీరంలోని కండరాలు ఆ కదలికలను గుర్తుంచుకొంటాయి. అందుకే.. ఈ ఆటమొత్తం సాధనపైనే ఆధారపడి ఉంటుంది. మొదటగా దీనిలో ఏదైనా నేర్చుకోవాలనుకుంటే.. మళ్లీ మళ్లీ దానిని సాధన చేయాలి. అందుకే లెంగ్త్బాల్స్ను మేము కచ్చితంగా వేయగలుగుతున్నాము. మీరు ఏమి చేస్తున్నారో తెలుసుకోవడానికి ప్రాక్టీస్ అనేది చాలా ముఖ్యం. పనిభారం గురించి ఆలోచించొద్దు. మీరు ఆట నేర్చుకోవాలి అనుకొన్నప్పుడు.. తగినంత బౌలింగ్ చేయకపోతే.. ఎలా ఆ కళను నేర్చుకొంటారు. మనం అనుకోగానే జరిగిపోవడానికి అదేమీ వీడియోగేమ్ కాదు. మీరు పదేపదే శ్రమించాల్సిందే అని జెస్సీ తన విజయ రహస్యాన్ని పంచుకొన్నాడు. గతంలో ఈ రికార్డు లెజెండ్ కపిల్దేవ్ పేరిట (51) ఉండేది. గబ్బాలో 9 వికెట్లు సాధించడంతో బుమ్రా కౌంట్ 53కి చేరింది.ప్రస్తుత సిరీస్లో ఆసీస్ను భయపెట్టిన భారత బౌలర్గా బుమ్రా నిలిచాడు. తొలి టెస్టో ఏకంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఘనతను అందుకొన్నాడు. ఆ టెస్ట్ తొలి ఇన్నింగ్స్లో 18 ఓవర్లకు 5/30 సాధించి ఆసీస్ వెన్ను విరిచాడు. ఇక రెండో ఇన్నింగ్స్లో కూడా 3/42తో భారత్ను విజయతీరాలకు చేర్చాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల..



- ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల చేసిన ఐసీసీ
- ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం
- ఫిబ్రవరి 22న దుబాయిలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్
- మార్చి 9న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్




ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ను ఐసీసీ విడుదల చేసింది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 22న దుబాయ్లో భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరుగనుంది. గ్రూప్ దశలో భారత్ మొత్తం మూడు మ్యాచ్ లు ఆడనుంది. మార్చి 9న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. కాగా.. మ్యాచ్ల నిర్వహణ హైబ్రిడ్ మోడల్లో నిర్వహించానున్నారు. మరోవైపు.. టీమిండియా మ్యాచ్లు విదేశాల్లోనే జరగనున్నాయి. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లో జరుగుతాయి. ఈ సారి ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.. గ్రూప్-ఏలో భారత్, పాక్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. కాగా.. మార్చి 4న సెమీఫైనల్-1, 5వ తేదీన సెమీ ఫైనల్ -2, మార్చి 9న ఫైనల్ మ్యాచులు జరుగుతాయి. సెమీ-ఫైనల్ మరియు ఫైనల్ రెండింటికీ రిజర్వ్ రోజులు ఉంటాయి.

**భారత్ మ్యాచ్లు ఇవే**

ఫిబ్రవరి 20: బంగ్లాదేశ్ భారత్ - దుబాయ్
మార్చి 2: న్యూజిలాండ్ భారత్ - దుబాయ్

పూర్తి షెడ్యూల్ ఇదే

ఫిబ్రవరి 19 : పాకిస్థాన్ న్యూజిలాండ్ - కరాచీ
ఫిబ్రవరి 20: బంగ్లాదేశ్ ఇండియా- దుబాయ్
ఫిబ్రవరి 21: అఫ్గానిస్థాన్ దక్షిణాఫ్రికా - కరాచీ
ఫిబ్రవరి 22 : ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ - లాహోర్
ఫిబ్రవరి 23: పాకిస్థాన్ భారత్ - దుబాయ్
ఫిబ్రవరి 24: బంగ్లాదేశ్ న్యూజిలాండ్ - రావల్పిండి
ఫిబ్రవరి 25: ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా - రావల్పిండి




ఫిబ్రవరి 26: అఫ్గానిస్థాన్ ఇంగ్లాండ్ - లాహోర్
ఫిబ్రవరి 27: పాకిస్థాన్ బంగ్లాదేశ్ - రావల్పిండి
ఫిబ్రవరి 28: అఫ్గానిస్థాన్ ఆస్ట్రేలియా - లాహోర్
మార్చి 1: దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ - కరాచీ
మార్చి2: న్యూజిలాండ్ భారత్ - దుబాయ్
మార్చి 4: సెమీ ఫైనల్ - దుబాయ్
మార్చి 5: సెమీఫైనల్ 2 - లాహోర్
మార్చి 9: ఫైనల్ -లాహోర్ ( భారత్ ఫైనల్కు వెళ్తే దుబాయ్)

తీవ్ర తర్జనభర్జనల తర్వాత భారత్ కోరినట్లుగా హైబ్రిడ్ మోడల్లోనే టోర్నీ జరగనున్న సంగతి తెలిసిందే. 2024-27 మధ్య ఐసీసీ ఈవెంట్లలో టీమ్ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్లు (భారత్, పాకిస్థాన్లో ఎక్కడ జరిగిన) తటస్థ వేదికలోనే నిర్వహిస్తారు. 2025 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ (భారత్), 2026 టీ20 ప్రపంచ కప్ (భారత్, శ్రీలంక) లో జరగనున్నాయి. ఈ టోర్నీల కోసం పాకిస్థాన్ జట్టు భారత్లో పర్యటించదు. తటస్థ వేదికలో పాక్ మ్యాచ్లు నిర్వహిస్తారు. 2028 టీ20 ప్రపంచ కప్ ఆతిథ్య హక్కులను పాక్ దక్కించుకుంది. ఈ టోర్నీకి కూడా హైబ్రిడ్ మోడల్ నిబంధన వర్తిస్తుంది.

# సచిన్‌కు థాంక్స్..

## ఆస్పత్రి బెడ్‌పై నుంచి వినోద్ కాంబ్లీ సందేశం



తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ కోలుకుంటున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది. మూత్ర ఇన్ఫెక్షన్, ఇతర సమస్యలతో శనివారం థానె ఆస్పత్రిలో చేరాడు. సోమవారం పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతని మెదడులో రక్తం గడ్డ కట్టినట్లు గుర్తించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. మంగళవారం మరికొన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్ వివేక్ త్రివేది తెలిపారు. కాంబ్లీకి జీవితాంతం ఉచితంగా వైద్యం అందించాలని ఆసుపత్రి ఇన్ఛార్జ్ ఎస్.సింగ్ నిర్ణయించుకున్నట్లు త్రివేది పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం కాంబ్లీ బెడ్ పైనుంచే జాతీయ మీడియాతో మాట్లాడి భావోద్వేగానికి గురయ్యాడు. మేం ఛాంపియన్స్ అనే మోటివేషనల్ సాంగ్ పాడి క్రికెట్పై తనకున్న ప్రేమను మరోసారి చాటుకున్నాడు. ఆటపై తనకు ప్రేమ ఎన్నటికీ తగ్గదని పేర్కొన్నాడు.తన చిన్ననాటి స్నేహితుడు, మాజీ సహచరుడు సచిన్ తెందూల్కర్‌తో పాటు తనకు మద్దతుగా నిలిచిన శ్రేయోభిలాషులందరికీ కృాఎతజ్ఞతలు చెప్పాడు. ప్రస్తుతం నా ఆరోగ్యం మెరుగవుతోంది. నాకు ఎల్లప్పుడూ సచిన్ తెందూల్కర్ మద్దతుగా నిలుస్తున్నాడు. అతనికి కృాఎతజ్ఞలు తెలుపుతున్నా. నేను క్రికెట్ను ఎప్పటికీ వదిలిపెట్టను. ఎందుకంటే నేను ఎన్ని సెంచరీలు, డబుల్ సెంచరీలు కొట్టానో నాకు గుర్తుంది. ఇక్కడి డాక్టర్ వల్లే బతికి ఉన్నా. ఆయన నన్నేం అడిగినా చేసేందుకు సిద్ధంగా ఉన్నా అని కాంబ్లీ వివరించాడు. గతంలో కాంబ్లీ అనారోగ్య సమస్యలతో బాధపడినప్పుడు శస్త్రచికిత్సల కోసం సచిన్ ఆర్థిక సాయం చేసిన సంగతి తెలిసిందే. కాంబ్లీ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని అతని స్నేహితుడు మార్కస్ కూటో మీడియాతో పంచుకున్నారు. కాంబ్లీ ప్రస్తుతం బాగున్నాడు. మూత్రనాళ ఇన్ఫెక్షన్తో శనివారం ఆస్పత్రిలో చేరాడు. ఈ రోజు అతడిని కలిశాను. అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కాంబ్లీని నెలరోజులపాటు ఆస్పత్రిలో ఉంచాలని కోరాను. మెడికల్ బిల్లులు చెల్లించేందుకు కచ్చితంగా ఎవరో ఒకరు సాయం చేస్తారు అని మార్కస్ కూటో పేర్కొన్నారు. క్రికెటర్గా రాణించిన వినోద్ కాంబ్లీపై తమకు గౌరవం ఉందని, అతను కోలుకునేందుకు అవసరమైన చికిత్స అందిస్తామని ఆస్పత్రిలో వైద్యులు తెలిపారు.

## టీ 20 ప్రపంచ కప్ కోసం

# భారత మహిళల జట్టు..





- ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 కోసం భారత జట్టు ప్రకటన
- అండర్-19 జట్టుకు నిక్కీ ప్రసాద్ కెప్టెన్, వైస్ కెప్టెన్ సానికా చాల్కే
- 18 జనవరి 2025 నుండి 2 ఫిబ్రవరి 2025 వరకు కౌలాలంపూర్‌లో టోర్నమెంట్

ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. బీసీసీఐ మహిళల సెలక్షన్ కమిటీ జట్టును ప్రకటించింది. భారత మహిళల అండర్-19 జట్టుకు నిక్కీ ప్రసాద్ కెప్టెన్గా వ్యవహరించనుంది. వైస్ కెప్టెన్గా సానికా చాల్కే వ్యవహరించనుంది. ఈ టోర్నమెంట్ 18 జనవరి 2025 నుండి 2 ఫిబ్రవరి 2025 వరకు మలేషియాలోని కౌలాలంపూర్లో జరుగుతుంది. కాగా.. ఆసియా కప్ విజేత జట్టులో ఉన్న 14 మంది ఆటగాళ్లను జట్టులో ఉంచారు. ఒకే ఒక్క మార్పు ఫాస్ట్ బౌలర్ వైష్ణవి ఎస్ స్థానంలో నందన ఎస్ ను తీసుకున్నారు. అలాగే.. జట్టులో కమలిని జి, భావికా అహిరే రూపంలో ఇద్దరు వికెట్ కీపర్లు ఉండగా.. ముగ్గురు స్టాండ్బై ప్లేయర్లు నందన ఎస్, ఇరా జె, అనాది టి కూడా జట్టులో చోటు దక్కించుకున్నారు.డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, మలేషియా, వెస్టిండీస్, శ్రీలంక గ్రూప్-ఎలో ఉన్నాయి. జనవరి 19న కౌలాలంపూర్లో వెస్టిండీస్తో జరిగే మ్యాచ్లో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి 4 గ్రూపులలో 4 జట్లు ఉంటాయి. ప్రతి గ్రూప్లోని టాప్లో ఉన్న జట్లు సూపర్ సిక్స్కు చేరుకుంటాయి. సూపర్ సిక్స్ దశలో ఉన్న జట్లను రెండు గ్రూపులుగా చేర్చారు. మొదటి గ్రూప్లో గ్రూప్ ,్రా జట్లు ఉంటాయి. గ్రూప్ 2- , జట్లు ఉంటాయి. ప్రతి జట్టు ఇతర గ్రూపులోని జట్టుతో తలపడుతుంది. అర్హత సాధించిన జట్టుతో 2 మ్యాచ్లు ఆడనుంది. ఆ తర్వాత.. సూపర్ సిక్స్ గ్రూప్ నుండి మొదటి రెండు జట్లు జనవరి 31న జరగాల్సిన సెమీ-ఫైనల్కు చేరుకుంటాయి. ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 2 న జరుగుతుంది.2025లో జరిగే ప్రపంచ కప్లో పాల్గొనే జట్లు (ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్) ఈ పోటీలో పాల్గొంటుడగా.. మలేషియా నేరుగా ప్రవేశించింది. అలాగే.. నేపాల్, నైజీరియా, సమోవా, స్కాట్లాండ్, యునైటెడ్ స్టేట్స్ ప్రాంతీయ టోర్నమెంట్లను గెలుచుకోవడంతో పోటీలో తమ స్థానాలను ఖాయం చేసుకున్నాయి.

**19 మహిళల 20 2025 కోసం భారత జట్టు:** నిక్కీ ప్రసాద్ (కెప్టెన్), సానికా చాల్కే (వైస్ కెప్టెన్), జి. త్రిష, కమలిని. జి (వికెట్ కీపర్), భావికా అహిర్ (వికెట్ కీపర్), ఈశ్వరి అవసరే, మిథిలా వినోద్, జోషితా విజె, సోనమ్ యాదవ్, పరిణీత సిసోడియా, కేసరి దృష్టి, ఆయుషి శుక్లా, ఆనందిత కిషోర్, ్రా షబ్నం, వైష్ణవి.రిజర్వ్ ప్లేయర్లు: నంధన, ఇరా జె, అనాది. టి.


## టీమిండియా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్..

### ముగ్గురు ప్లేయర్‌కు ఇదే చివరి టోర్నీ?



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీ షెడ్యూల్ విడుదలైంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వంటి సీనియర్ ఆటగాళ్లకు ఈ టోర్నీ చాలా కీలకం కానుంది. ఈ ఆటగాళ్ల వయస్సును పరిగణనలోకి తీసుకుంటే, ఇది వారి చివరి ఛాంపియన్స్ ట్రోఫీగా అని చెప్పవచ్చు. 2013, 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో బ్యాట్స్మెన్గా రోహిత్ ఆడాడు. అయితే ఈసారి కెప్టెన్గా తొలిసారి ఆడనున్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 హైబ్రిడ్ మోడల్లో ఆడబోతుంది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరిగే ఈ టోర్నీ షెడ్యూల్ను ప్రకటించారు. 8 సంవత్సరాల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ తిరిగి రానున్నందున, టీమిండియాలోని చాలా మంది ఆటగాళ్లు ఈ టోర్నమెంట్లో తొలిసారి ఆడనున్నారు. ఈ టోర్నమెంట్లో ఓ టీమిండియా ఆటగాడు ప్రత్యేకంగా అరంగేట్రం చేయనున్నాడు. కానీ అరంగేట్రంతో పాటు, ఈ ఆటగాడి చివరి ఛాంపియన్స్ ట్రోఫీగా కూడా ఇదే అయ్యే అవకాశం ఉంది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వంటి సీనియర్ ఆటగాళ్లకు ఈ టోర్నీ చాలా కీలకం కానుంది. ఈ ఆటగాళ్ల వయస్సును పరిగణనలోకి తీసుకుంటే, ఇది వారి చివరి ఛాంపియన్స్ ట్రోఫీగా అని చెప్పవచ్చు. 2013, 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో బ్యాట్స్మెన్గా రోహిత్ ఆడాడు. అయితే ఈసారి కెప్టెన్గా తొలిసారి ఆడనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ టీమిండియా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి.మరోవైపు రోహిత్ శర్మకు ఇదే చివరి ఛాంపియన్స్ ట్రోఫీ కూడా కావచ్చు. రోహిత్కి ప్రస్తుతం 37 ఏళ్లు, ఏప్రిల్ 2025లో అతనికి 38 ఏళ్లు వస్తాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తదుపరి ఎడిషన్ 2029 సంవత్సరంలో జరుగుతుంది. అప్పటికి రోహిత్ వయసు 42 ఏళ్లు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్కి ఆ వయసు వరకు ఫిట్గా ఉండటం చాలా కష్టం. ఈ వయసులో అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఆటగాళ్లు చాలా తక్కువ. అంటే ఇది వైట్ బాల్ ఫార్మాట్లో రోహిత్కి చివరి టోర్నమెంట్ కూడా కావచ్చు, ఎందుకంటే అతను 20 నుండి రిటైర్ అయ్యాడు. తదుపరి ప్రపంచ కప్ కూడా 2027లో జరిగింది. ఆ టోర్నీలో కూడా రోహిత్ ఆడటం కష్టమని చెప్పవచ్చు.

## సానియా, షమీ పెళ్లి ఫొటోలు వైరల్!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ తన సతీమణి హసీన్ జహాన్కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. షమీపై లైంగిక ఆరోపణలు, గృహహింస చట్టం కింద హసీన్ కేసులు వేశారు. ప్రస్తుతం షమీ ఒంటరిగా ఉంటున్నాడు. మరోవైపు భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా పాకిస్థాన్ వెటరన్ క్రికెటర్ షోయబ్ మాలిక్కు గతేడాది విడాకుల ఇచ్చారు. ప్రస్తుతం ఆమె తన కొడుకుతో కలిసి దుబాయ్లో ఉంటున్నారు. అయితే ఇప్పటికే సానియా, షమీపై పలు వార్తలు రాగా.. తాజాగా వీరిద్దరికి సంబంధించిన ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.సానియా మీర్జా, మహమ్మద్ షమీ పెళ్లి చేసుకున్నట్లు నెట్టింటి జోరుగా ప్రచారం జరుగుతోంది. వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే ఈ ఫొటోస్ అన్నీ ఫేక్. కొందరు ఆకతాయిలు కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో సానియా, షమీ పెళ్లి చేశారు. ఏఐ టెక్నాలజీతో రూపొందించిన ఫేక్ పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. సానియా, షమీ పెళ్లి చేసుకోలేదు.. వారి కెరీర్తో బిజీగా ఉన్నారు. మరి ఈ ఫొటోలపై ఇద్దరు స్టార్స్ ఎలా స్పందిస్తారో చూడాలి.



## అవార్డులే

# నా లక్ష్యం కాదు


- పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు రెండు పతకాలు సాధించిన మను భాకర్
- ఖేల్ రత్న అవార్డుకు నామినేట్ కాలేదని వార్తలు
- క్రీడావర్గంలో తీవ్ర చర్చ

ఒకే ఒలింపిక్స్లో భారత్కు రెండు మెడల్స్ సాధించిన షూటర్ మను బాకర్కు ఖేల్ రత్న అవార్డుల నామినేషన్ల జాబితాలో చోటు దక్కని విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే ఆమె కుటుంబసభ్యులు, క్రీడాభిమానులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంపై మను బాకర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో ఏదో లోపం జరిగి ఉండొచ్చని..దానిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఒక అథ్లెట్గా దేశం కోసం ఆడటం తన బాధ్యత అని వెల్లడించారు. ప్రజల్లో గుర్తింపు, అవార్డులు తనకు స్ఫూర్తినిస్తాయే.. కానీ, అవే తన లక్ష్యాలు కాదని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.కాగా అంతకు ముందు ఆమె కోచ్ జస్పాల్ రాణా స్పందించారు. ఒకే ఒలింపిక్స్లో రెండు పతకాలు సాధించిన చరిత్ర సృష్టించిన మను బాకర్ ఎవరో కమిటీ వారికి తెలీదా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశానికి అంతటి పేరు తెచ్చిన మను దరఖాస్తు చేసుకోలేదని అంటున్నారు. అలా ఎలా చెబుతారు? తను దరఖాస్తు చేసుకోకపోయినా లిస్ట్లో కచ్చితంగా తన పేరు ఉండి తీరాలి. ధ్యాన్చంద్ ఖేల్రత్న దరఖాస్తుల్లో ఆమె పేరు లేకపోతే క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏమి చేస్తున్నాయి..దీనికి వారినే బాధ్యులను చేస్తాను అని అన్నారు. క్రీడాకారులు అవార్డుల కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనలు ఉండకూడదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణి యన్ నేతృత్వంలో 12 మందితో దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ధ్యాన్చంద్ ఖేల్రత్న అవార్డు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ అవార్డుల కోసం స్వయంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని అథ్లెట్లకు మంత్రిత్వ శాఖ కల్పించింది. అయితే ఈ జాబితాలో మను బాకర్కు చోటుదక్కకపోవడంతో వివాదం మొదలైంది. కాగా ఈ పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో ఆమె పేరు ఉంటుందని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఉన్నత వర్గాలు చెబుతున్నాయి. ఇంకా తుది జాబితా సిద్ధం కాలేదు. వచ్చిన ప్రతిపాదనలపై ఒకట్రెండు రోజుల్లో క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ నిర్ణయం తీసుకుంటారు. ఇందులో కచ్చితంగా ఆమె (మను) పేరుండే అవకాశముంది అని ఆ వర్గాలు తెలిపాయి.



# ది ఇండియా హౌస్ నుంచి సతిగా సాయి మంజ్రేకర్

నిఖిల్ మచ్- అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. రామ్ వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, విక్రమ్ రెడ్డి వర్సెస్ మెగా పిక్చర్స్ ప్రొడక్షన్ పార్టనర్స్ గా వున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా ఫిమేల్ లీడ్ సాయి మంజ్రేకర్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆమె సతి పాత్రను పోషిస్తుంది, సాంప్రదాయ అవతార్ అందంగా కనిపించింది. సొగసైన చీర, నగలు ధరించి దూరం వైపు చూస్తూ ఎలిగెంట్ గా కూర్చున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ ఎట్రాక్టివ్ పోస్టర్ లో అద్భుతంగా కనిపిస్తోంది. ఈ పీరియడ్ డ్రామా1905లో సెట్ చేయబడింది. ఇది ప్రేమ, విప్లవం ఇతివృత్తాలను చూపుతోంది. నిఖిల్, సాయి మంజ్రేకర్ ల ప్రేమకథ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటి కానుంది. ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు.




# "దిల్ రూబా" షూటింగ్ కంప్లీట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా "దిల్ రూబా" సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అరుదైన బ్యూటిఫుల్ లోకేషన్స్‌లో సినిమాను హై క్వాలిటీతో రూపొందించారు. త్వరలోనే ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ వెల్లడించారు.

## సూర్య సినిమా

# 'డాకు మహారాజ్' సెకండ్ సింగిల్



వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్న 'డాకు మహారాజ్'పై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టైటిల్ టీజర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి, ఇటీవల విడుదలైన మొదటి గీతం 'ది రేజ్ ఆఫ్ డాకు'కి అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతం చిన్ని విడుదలైంది. బాలకృష్ణ, తమన్ కలయిక అంటే పాటలపై సంగీత ప్రియుల్లో అంచనాలు ఉండటం సహజం. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా 'డాకు మహారాజ్'కి తమన్ అద్భుతమైన సంగీతం అందించారని మొదటి గీతంతోనే అర్థమైంది.

# "డ్రింకర్ సాయి"లో కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది - ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇంటర్వ్యూలో "డ్రింకర్ సాయి" సినిమా హైలైట్స్ హీరో ధర్మ తెలిపారు. మాది గుంటూరు లోని హను మాన్ జంక్షన్. చిన్నప్పటి నుంచి యాక్టింగ్, డ్యాన్స్ అంటే ఆసక్తి ఉండేది. చిరంజీవి పాటలకు డ్యాన్స్‌లు చేసేవాడిని. స్కూల్ లో ఉన్నప్పుడు నాటకాల్లో నటించాను. అలా క్రమంగా సినిమాల మీద ఇష్టం పెరిగింది. మా తాతగారు ఎగ్జిబిటర్. హనుమాన్ జంక్షన్‌లో థియేటర్ ఉండేది. మా నాన్న కాకాణి బాబు సుహాసని, శోభన్‌బాబు జంటగా పుణ్యదంపతులు సినిమాకు వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా చేశారు. నాకు తెలిసిన అంకుల్ ఒకరు మీ నాన్న ప్రొడ్యూసర్ కదా నీతోనే సినిమా చేయమను అన్నారు. కానీ నాన్నకు నేను ఇండస్ట్రీలోకి వెళ్లడం ఇష్టం లేదు. మాకు కొన్ని థియేటర్స్ ఉన్నాయి. కొన్ని రోజులు ఆ థియేటర్స్‌లో వర్క్ చేశా. రోజూ సినిమాలు చూస్తుండేవాడిని. నన్ను నేను తెరపై ఎప్పుడు చూసుకుందామా అని అనిపించేది. ఇంజినీరింగ్ చదివాక నేను సొంతంగా బిజినెస్ స్టార్ట్ చేశా. లాభాలు చూశాను. ఆ తర్వాత సత్యానంద్ ఇనిస్టిట్యూట్ లో చేరి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నాను. నా అభిమాన నటుడు ప్రభాస్. ఆయన నటన చూస్తే ఎంతో నాచురల్ గా ఉంటుంది. డ్యాన్సుల్లో చిరంజీవి గారి గ్రేస్ మరే హీరోకు రాదనేది నా అభిప్రాయం. నేను సింధూరం అనే సినిమాలో నటించాను.



# శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ పాజిటివ్‌గా వుంది : డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం, సీయా



గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్ళు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ బాబీ కొల్లి, కళ్యాణ్ కృష్ణ ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబి కొల్లి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నేను ఈవెంట్ కి రావడం కారణం రైటర్ మోహన్. నేను, మోహన్ కలిసి ఒక డైరెక్టర్ దగ్గర రైటర్స్‌గా పని చేసాం. ఈ సినిమాతో తను దూసుకుపోతాడనే నమ్మకం ఉంది. మోహన్ చాలా మంచి ఎంటర్టైన్మెంట్ రాయగలడు. ఈ సినిమాని ఫన్‌తో పాటు సస్పన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో డిజైన్ చేయడం చాలా మంచి ఐడియా. తను సస్పెన్స్‌ని చాలా అద్భుతంగా తీసాడని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. అనన్య గారికి చాలా సక్సెస్ లు వస్తాయని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# 'బరోజ్ 3డీ' ప్రేమతో చేసిన సినిమా సూపర్ స్టార్ మోహన్ లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ 'బరోజ్ 3డీ'. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. హీరో, డైరెక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత నాలుగు దశాబ్దాలుగా అద్భుతమైన చిత్ర పరిశ్రమలో భాగం కావడం ఓ గౌరవంగా భావిస్తున్నాను. ఎన్నో కథలు, పాత్రలతో మీకు చేరువయ్యాను. మీ ప్రేమ ఆదరణకు కృతజ్ఞతలు. బరోజ్ చిత్రానికి దర్శకత్వం వహించానని మీ అందరికీ చెప్పడం చాలా ఆనందంగా వుంది. ఇది త్రీడీ ఫిల్మ్. నేటివ్ త్రీడీలో తీసిన సినిమా. గత 40 ఏళ్ళుగా ఈ ఫార్మెట్ లో సినిమాని ఎవరూ ప్రయత్నించలేదు. ఇది చిల్డ్రన్ ఫ్రెండ్లీ ఫిల్మ్. పిల్లలు, పెద్దలు అందరూ చూడాల్సిన సినిమా. చాలా ప్రేమతో తీశాం. మనలోని బాల్యాన్ని సెలబ్రేట్ చేసుకునే సినిమా. స్టొరీ టెల్లింగ్ చాలా కొత్తగా వుంటుంది. సంతోష్ శివన్ లాంటి ఇండియన్ బెస్ట్ కెమరామెన్ ఈ సినిమాకి పని చేశారు. ఫస్ట్ త్రీడీ ఫిల్మ్ కి పని చేసిన నా ఫ్రెండ్ రాజీవ్ కుమార్ ఇందులో పార్ట్ అయ్యారు. బాల మేధావి లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి పాటలు సమకూర్చారు. తనలో అమాయకత్వం స్వచ్ఛమైన పాటలని అందించాయి. ఈ సినిమా బీజీఎం చాలా ప్రత్యేకంగా వుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్ తో అసోసియేట్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. వారి ప్రొడక్షన్ జనతా గ్యారేజ్ సినిమా చేశాను. బరోజ్ కంటెంట్ వారికి చాలా నచ్చింది. గ్రేట్ విజన్ తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ప్రపంచం అంతా చూడదగ్గ సినిమా ఇది. అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

# 27న థియేటర్లలో "బ్లడ్"




హారర్, సస్పెన్స్, కామెడీ కథా చిత్రాలకు ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. ఆ కోవలో విభిన్నంగా తెరక్కెక్కించిన చిత్రం "బ్లడ్". గతంలో "డేంజర్ లవ్ స్టోరీ"తో పాటు పలు చిత్రాలను నిర్మించిన అవధూత గోపాల్ దర్శక, నిర్మాతగా తీసిన చిత్రమిది. శ్రీ లక్ష్మీ కనకవర్షిణి క్రియేషన్స్ పతాకంపై గౌరవ్ హీరోగా, గోపాలరావు, నందినీ కపూర్, జబర్దస్త్ వినోదిని, రాకింగ్ రాకేష్, ప్రధాన పాత్రలలో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ప్రెస్ మీట్ మంగళవారం హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో జరిగింది. దీనికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, "జబర్దస్త్ " అప్పారావులతో పాటు నటుడు విజయభాస్కర్ చిత్రంప్రోమోలను ఒక్కోరు ఒక్కోటి ఆవిష్కరించగా, "జబర్దస్త్" వినోదిని, "జబర్దస్త్" చిట్టిబాబు, నటులు కొల్హాపూర్ రామచంద్ర గౌడ్, ఆనందభారతి, కొల్హాపూర్ రామకృష్ణ ఐటమ్ సాంగ్ ను ఆవిష్కరించారు. అతిథి రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, "అవదూత గోపాల్ కు సినిమా అంటే ప్రాణం. అందుకే ఆయన మంచి స్క్రిప్ట్ కుదిరినప్పుడల్లా సినిమాలు తీస్తూనే ఉన్నారు. ప్రోమోస్ తో పాటు ఐటమ్ సాంగ్ కూడా సినిమాను బాగా తీశారనేందుకు ఒక సూచికగా నిలిచాయి" అని అన్నారు.

# 'కేడీ ది డెవిల్' నుంచి పాట

కన్నడ ఇండస్ట్రీలో భారీ చిత్రాలను నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా 'కేడీ ది డెవిల్' అనే చిత్రం రానుంది. విజనరీ డైరెక్టర్ ప్రేమ్ దర్శకత్వంలో ఈ మూవీని భారీ ఎత్తు తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి కన్నడ నేల ఆచార సంస్కృతులు, భారతీయ జానపద గేయాల్లోని అందాన్ని చూపించేలా 'శివ శివ' అనే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను హిందీలో అజయ్ దేవగణ్, తమిళంలో లోకేష్ కనకరాజ్, తెలుగులో హరీష్ శంకర్ రిలీజ్ చేస్తూ చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. అర్జున్ జన్యా బాణీ, విలియం డేవిడ్ కొరియోగ్రఫీ పాటలోని డెప్త్ ఇండియన్ ఫోక్ మ్యూజిక్ గొప్పదనాన్ని చాటి చెబుతున్నాయి. కన్నడలో ఈ పాటను ప్రేమ్, కైలాష్ కేర్ ఆలపించారు. తెలుగు, తమిళంలో విజయ్ ప్రకాష్.. మలయాళంలో ప్రణవం శశి పాడారు. ఇక హిందీలో కైలాష్ కేర్, సలీమా మాస్టర్ కలిసి ఆలపించారు. కన్నడలో ఈ పాటను మంజునాథ్ బి.ఎస్, తమి ళంలో మదన్ కార్కి, తెలుగులో చంద్రబోస్ హిందీలో రక్విబ్ ఆలం, మలయాళంలో మన్‌కోంబు గోపాలకృష్ణన్ రాశారు. ఆనంద్ ఆడియో లేబుల్ మీద ఈ పాటను మార్కెట్‌లోకి విడుదల చేశారు.





# 2024లో పెళ్లి చేసుకున్న టాలీవుడ్ సెలబ్రెటీలు

**మరికొద్దిరోజుల్లో క్యాలెండర్‌లో కొత్త ఇయర్ రానున్న సంగతి తెలిసిందే. ఈ సంవత్సరంలో ఎన్నో చేదు, తీపి జ్ఞాపకాలు ఉన్నాయి. వీటిని గుర్తు చేసుకుంటూ కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టనుంది ప్రపంచం. మనమే కాదు.. ప్రముఖులకు కూడా 2024లో ఎన్నో తీపి జ్ఞాపకాలను అందించింది. ఈ క్రమంలో ఈ ఏడాది కొంతమంది స్టార్స్ తమ బ్యాచిలర్ లైఫ్‌కు ఫుల్ స్టాప్ పెట్టి వివాహ బంధంలోకి అడుగుపెట్టారు.**

తెలుగు, తమిళ, హిందీ భాషల్లో తిరుగులేని స్టార్‌గా వెలుగొందిన రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఏడాది పెళ్లి పీటలెక్కారు. బాలీవుడ్ నిర్మాత, తన చిరకాల మిత్రుడు జాకీ భగ్నానీతో కొన్నేళ్ల పాటు ప్రేమాయణం నడిపించిన ఆమె అతనితో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏడడుగులు వేశారు.



రాజ కుటుంబీకురాలు, సినీ నటి అదితి రావు హైదరి .. హీరో సిద్ధార్థ్‌తో సుదీర్ఘకాలంగా ప్రేమలో ఉన్నారు. ఎప్పటి నుంచో డేటింగ్‌లో ఉన్న ఈ జంట ఈ ఏడాది తమ ప్రేమ జీవితానికి వీడ్కోలు పలికి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. తెలంగాణలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయంలో వీరి వివాహం నిరాడంబరంగా జరిగింది.



తెలుగులో టాలెంటెడ్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం తన కోస్టార్ రహస్య గోరఖ్‌తో ప్రేమలో పడ్డారు. కొద్ది రోజుల పాటు ప్రేమ జీవితాన్ని ఎంజాయ్ చేసిన ఈ జంట ఆగస్టులో పెళ్లి పీటలెక్కారు. తను వచ్చిన తర్వాత జీవితం పూర్తిగా మారిపో యిందన్న కిరణ్ ఇటీవల క మూవీతో పాన్ ఇం డియా రేంజ్‌లో మంచి హిట్ కొట్టారు.



దక్షిణాదిలో స్టార్ హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న శరత్ కుమార్ గారాలపట్టి వరలక్ష్మీ శరత్ కుమార్ తన చిరకాల మిత్రుడు, బాయ్‌ఫ్రెండ్ నికోలాయ్ సచ్‌దేవ్‌తో ప్రేమలో పడి ఆయనను పెళ్లాడింది. ఇటీవలే హనీమూన్ ఫినిష్ చేసుకుని వచ్చిన ఈ జంట చెన్నైలో ల్యాండైంది.




ఈ ఏడాది పెళ్లిళ్లలో మాత్రం స్టార్ హీరోయిన్, మహానటి ఫేం కీర్తి సురేష్ షాకిచ్చారనే చెప్పొచ్చు. తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టితో దాదాపు 15 ఏళ్ల పాటు ప్రేమలో ఉన్న ఈ ముద్దుగుమ్మ.. అత్యంత రహస్యంగా ప్రేమాయణం సాగించి సైలెంట్‌గా పెళ్లి చేసుకుంది. ఈ ఏడాది డిసెంబర్‌లో గోవాలో హిందూ, క్రిస్టియన్ సాంప్రదాయాల ప్రకారం వీరి పెళ్లి జరిగింది.



అక్కినేని నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య హీరోయిన్ శోభిత ధూళిపాళ గత కొన్నేళ్ల పాటు ప్రేమించుకుని ఈ ఏడాది ఎంగేజ్‌మెంట్ చేసుకుని షాకిచ్చారు. ఈ డిసెంబర్‌లో హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన వీరి వివాహానికి సినీ, రాజకీయ, క్రీడా రంగాల ప్రముఖులు తరలివచ్చి వధూవరులను ఆశీర్వదించారు.



ఇక తెలుగు నాట క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా గుర్తింపు తెచ్చుకున్న సుబ్బరాజు 47 ఏళ్ల వయసులో స్రవంతి అనే అమ్మాయిని వివాహం చేసుకుని షాకిచ్చాడు. స్టార్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి నవంబర్‌లో డాక్టర్ ప్రీతి చల్లాను వివాహం చేసుకున్నారు.





కలర్ ఫోటో సినిమాకు దర్శకత్వం వహించిన సందీప్ రాజ్‌ను హీరోయిన్ చాందినిరావు పెళ్లాడారు. టాలీవుడ్ సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిల కుమారుడు శ్రీసింహాల వివాహం ఘనంగా జరిగింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044